News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :160 | ఖమ్మం | ఆదివారం, జూలై 28, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## ఉచితంగా ఇళ్లు అంటూ... ఏకంగా ఎమ్మెల్యేనే
# బురిడీ కొట్టించిన మాయగాడు..!

**సీకే న్యూస్ హైదరాబాద్ :** మనం మనం బరంపురం.. మీది తెనాలే.. మాది తెనాలే.. ఇలాంటి సెంటిమెంట్ ఎక్కడైనా పనిచేస్తుంది. సరిగ్గా ఈ వీక్‌నెస్‌పైనే కొట్టి.. ఓ మాయగాడు ఏకంగా ఎమ్మెల్యేనే బురిడీ కొట్టించాడు. ఒక్కసారి అతని మాటలు నమ్మి ఐస్ అయిపోయినోళ్ల జేబులు ఖాళీ చేసేసింది. సిట్టింగ్ ఎమ్మెల్యేను మోసం చేయడంతోపాటు దాదాపు 20 మందిని ముంచాడు ఓ కేటుగాడు.

తాను ఒక రిటైర్డు ఎంపీడీవోను అంటూ.. ఒక ఆర్గనైజేషన్ పేరుతో పేదలకు ఉచితంగా ఇండ్లు కట్టిస్తానని ఒక ఎమ్మెల్యేను నమ్మించాడు. గ్రామంలో శంఖుస్థాపన కూడా చేయించాడు. తీరా చూస్తే తను ఒక మోసగాడు అని తెలిసి అవాక్కయ్యారు. పేదలకు ఇండ్లు కట్టిస్తానని మోసం చేసిన వ్యక్తి పై పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేశారు.

వివరాలు 2లో..

# మీటర్లపై దుర్మార్గపు ఒప్పందం

మీటర్లు పెట్టడానికి ఒప్పుకోలేదని ఇంతకాలం వారు(భారాస నేతలు) ఊకదంపుడు ఉపన్యాసాలు చేశారు. దీనిపై హరీశ్‌రావు ఎవర్ని మభ్యపెడుతున్నారు? భారాస అధికారంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు పెడతామని సంతకాలు చేశారా, లేదా? తెలంగాణ విద్యుత్‌శాఖను కేంద్రానికి అప్పగించారా, లేదా? సమాధానం చెప్పాలి.
సీఎం రేవంత్



### కేంద్రంతో గత భారాస ప్రభుత్వం కుదుర్చుకుంది
### డిస్కంలపై కేంద్రం చర్యలు తీసుకునే ప్రమాదం
### వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి పాతబస్తీ మెట్రో పూర్తి
### గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల కుంభకోణం
### శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
### విద్యుత్ ఒప్పంద పత్రాలను సభకు అందించిన సీఎం

**సీకే న్యూస్ హైదరాబాద్ :** కేంద్రంతో గత భారాస ప్రభుత్వం చేసుకున్న దుర్మార్గపు ఒప్పందాలు తెలంగాణకు గుదిబండగా మారనున్నాయని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ డిస్కంలపై కేంద్రం చర్యలు తీసుకునే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్లను పెడతామంటూ 2017 జనవరి 4న కేంద్ర ప్రభుత్వంతో భారాస ప్రభుత్వం, రాష్ట్ర డిస్కంలు ఒప్పందంపై సంతకాలు చేశాయని సీఎం చెప్పారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ ఫీడర్ల వద్ద 2017 జూన్ 30కల్లా, 500 యూనిట్లలోపు వాడే కనెక్షన్లకు 2018 చివరికల్లా, 200 యూనిట్లలోపు వాడే కనెక్షన్లకు 2019 చివరికల్లా మీటర్లు పెడతామని అప్పటి రాష్ట్ర విద్యుత్‌శాఖ ప్రత్యేక ప్రధాన

వివరాలు 2లో..



# నవంబరు నుంచి పోలవరం పనులు

### అందుకు అవసరమైన నిధులివ్వండి
### కొత్త డయాఫ్రం వాల్‌ను ఖరారు చేయండి
### కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు వినతి

**సీకే న్యూస్ హైదరాబాద్ :** వరదలు తగ్గిన తర్వాత సీజన్ నష్టపోకుండా నవంబరు నుంచి పోలవరం ప్రాజెక్టు పనులు మొదలుపెట్టేలా నిధులు మంజూరుచేయాలని కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజ్ఞప్తి చేశారు. నీతి ఆయోగ్ పాలకమండలి సమావేశంలో పాల్గొనేందుకు దిల్లీకి వచ్చిన ఆయన శనివారం ఇక్కడి శ్రమశక్తిభవన్‌లోని జల్‌శక్తిశాఖ

వివరాలు 2లో..

# తెలంగాణ గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ

### సీపీ రాధాకృష్ణన్ మహారాష్ట్రకు
### పలు రాష్ట్రాలకు గవర్నర్ల నియామకం



**సీకే న్యూస్ హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం 10 రాష్ట్రాలకు గవర్నర్లను నియమించింది. ఇందులో ఏడుగురిని కొత్తగా నియమించగా, ముగ్గురిని ఒకచోట నుంచి మరోచోటకు బదిలీ చేసింది. శనివారం రాత్రి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ గవర్నర్‌గా త్రిపుర మాజీ ఉప ముఖ్యమంత్రి జిష్ణుదేవ్ వర్మ (66) నియమితులయ్యారు.

వివరాలు 2లో..

# మేం ఒప్పుకోలేదు

### సాగు మీటర్లపై సీఎం సభను తప్పుదోవ పట్టించారు
### ప్రభుత్వానికి విజన్ లేదు.. విమర్శ మాత్రమే తెలుసు
### కేంద్రం నుంచి భారీగా నిధులు ఎలా సమీకరిస్తారు?
### బెల్ట్ షాపులు పెట్టి ఎక్సైజ్ ఆదాయం పెంచుతారా!
### బడ్జెట్‌పై చర్చలో భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శ

వివరాలు 2లో..



**సీకే న్యూస్ హైదరాబాద్ :** వ్యవసాయ మోటార్లకు మీటర్లను పెట్టడానికి భారాస ప్రభుత్వం ఒప్పుకోలేదని, మందబలం ఉందని సీఎం రేవంత్ సభను తప్పుదోవ పట్టించారని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు అన్నారు. వ్యవసాయ

# గోదావరి ఉగ్రరూపం

### భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక
### స్థానిక కాలనీల్లో చేరిన నీరు
### శ్రీశైలానికి తరలి వస్తున్న కృష్ణా, తుంగభద్ర
### రోజుకు 35 టీఎంసీలకుపైగా వరద రాక



**సీకే న్యూస్ హైదరాబాద్ :** భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ఎగువ నుంచి భారీగా వరద రావడంతో శనివారం మధ్యాహ్నం 53 అడుగుల స్థాయిని దాటింది. దీంతో కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని

వివరాలు 2లో..

# పులివర్తి నానిపై దాడి కేసులో...
# మోహిత్‌రెడ్డి అరెస్టు

### బెంగళూరు విమానాశ్రయంలో చెవిరెడ్డి భాస్కరరెడ్డి తనయుణ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**సీకే న్యూస్ హైదరాబాద్ :** పులివర్తి నానిపై హత్యాయత్నం కేసులో వైకాపా నాయకుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. శనివారం రాత్రి దుబాయ్ వెళ్లబోతున్న ఆయనను బెంగళూరు విమానాశ్రయంలో నిలువరించారు. తిరుపతి డీఎస్పీ రవిమనోహరాచారి నేతృత్వంలోని బృందం మోహిత్‌ను అరెస్టు చేసింది. ఇటీవలి సార్వత్రిక ఎన్నికల సమయంలో చంద్రగిరి

వివరాలు 2లో..

# ప్రజల మీద పన్నులు వేయం

### త్వరలో కొత్త రేషన్‌కార్డులు ఇస్తాం
### మాది వందశాతం వాస్తవిక పద్దు
### మేం గొప్పలకు పోలేదు
### బడ్జెట్‌పై చర్చలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**సీకే న్యూస్ హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పన్నులు పెంచదని, ప్రజలపై ఏమాత్రం భారం వేయబోదని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. మోటార్లకు మీటర్లు పెట్టబోమన్నారు. త్వరలో కొత్త రేషన్‌కార్డులు ఇస్తామన్నారు. నూటికి నూరుశాతం తమ గ్యారంటీ హామీలను అమలు చేస్తామని చెప్పారు. శనివారం శాసనసభలో బడ్జెట్‌పై జరిగి న చర్చకు ఆయన సమాధానం చెప్పారు. “ఐదేళ్లు ఆషామాషీగా

వివరాలు 2లో..

# ఉచితంగా ఇళ్లు అంటూ.. ఏకంగా ఎమ్మెల్యేనే బురిడీ కొట్టించిన మాయగాడు..!

- మొదటి పేజి తరువాయి

ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం పాత కుప్పెనకుంట్ల గ్రామంలోని 20 మంది పేదలకు ఉచితంగా ఇండ్లు కట్టిస్తాను అని నమ్మించాడు. ఆంధ్రాలోని మచిలీపట్నం లో ఎంపీడీవోగా పని చేసి రిటైర్ అయ్యాను అంటూ నమ్మించాడు. అద్దంకి జనార్ధన్ రావు అనే వ్యక్తి PS రావు అనే ట్రస్ట్ ద్వారా పేదలకు ఇండ్లు ఉచితంగా కట్టిస్తాను అని గ్రామస్తులను సైతం నమ్మించాడు. అంతే కాదు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిని సైతం మా టలతో మాయ చేశాడు. పాత కుప్పెనకుంట్ల గ్రామంలో ఒక 20 ఇండ్లు కట్టేందుకు జూలై 8వ తేదీన శంఖు స్థాపన కార్యక్రమం కూడా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాగమయి ని అతిథిగా ఆహ్వానించారు. అనంత రం పేదలకు ఇండ్లు ఉచితంగా కట్టివ్వాలి అంటే ఒక్కొక్క రి నుంచి 4 వేలు నగదు వసూళ్లు చేసి ముఖం చాటేశా డు. దీంతో అనుమానం కలిగిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చి పూర్తి స్థాయిలో ఎంక్వైరీ చేయమని సూచించారు. ఈ నేపథ్యంలో పోలీసుల విచారణలో అతగాడు అసలు భాగోతం బయటపడింది. మాజీ ఎంపీడీవో అని చెప్పుకుంటున్న అద్దంకి జనార్దన్ రావుపై ఆంధ్రా లో ఐదు చోట్ల చీటింగ్ కేసులు ఉన్నట్లు గుర్తించారు పెనుబల్లి పోలీసులు. కేసు నమోదు చేసిన పోలీసలు, అతగాడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేపట్టారు.

# మీటర్లపై దుర్మార్గపు ఒప్పందం

- మొదటి పేజి తరువాయి

కార్యదర్శి అజయ్ మిశ్ర, తెలంగాణ దక్షిణ, ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)ల సీఎండీలు రఘుమారెడ్డి, గోపాలరావు సంతకాలు చేశారన్నారు. ఒప్పందానికి సంబంధించిన పత్రాలను సభకు రేవంత్‌రెడ్డి అందజేశారు. శనివారం అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ఈ స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే డిస్కంలపై కేంద్రం చర్యలు తీసుకునే అవకాశముంది. డిస్కంల మెడపై కత్తి వేలాడుతోంది. ఎన్నికలకు ముందు వ్యవసాయ కనెక్షన్లకు మీటర్లు పెడితే రైతులు ఉరేస్తారని తెలిసి.. మీటర్లు పెట్టకుండా తిరగబడ్డామని భారాస నేతలు చెబుతున్నారు. వ్యవసాయ మీటర్లు పెడతామని నేను అనని మాటలను అన్నట్లుగా చెబుతూ శాసనసభను భారాస సభ్యుడు హరీశ్‌రావు తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నారు. ఆయన మాటలు విని వ్యవసాయ మోటార్ల వద్ద మీటర్లు పెడతానని అన్నానా అని నాకే అనుమానం వచ్చింది. రికార్డులను తెప్పించి పరిశీలించా. గతంలో భారాస ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను పెడతామని ఒప్పందం చేసుకున్న పత్రాలనూ తెప్పించా. ఇందులో రెండు డిస్కంల సీఎండీలు చేసిన సంతకాలతో వివరాలన్నీ స్పష్టంగా ఉన్నాయి. వారు చేసుకున్న ఒప్పందం బయటపడినందుకు సభకు క్షమాపణ చెబుతారని ఊహిస్తే.. మళ్లీ తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద 100% మీటర్లు పెడతామని ఒప్పందంపై సంతకాలు చేశారు. అవి వ్యవసాయ కనెక్షన్ల వద్దే ఉంటాయి కదా. ఈ ట్రాన్స్‌ఫార్మర్లకు స్మార్ట్ మీటర్లు పెడతామని మోదీ సమక్షంలో 2017 జనవరి 4న సంతకాలు చేసిన ఒప్పందానికి సంబంధించిన రికార్డులన్నీ ఇక్కడే ఉన్నాయి. ఈ ఒప్పందాల కారణంగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయక తప్పని పరిస్థితి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి ఏర్పడింది. ఒప్పంద పత్రాలను మేం బయటపెట్టాం. ఇప్పటికైనా మీ(హరీశ్‌రావు) అనుభవాన్ని అబద్ధాలకు వినియోగించకుండా గతంలో చేసిన పాపాలకు సభ ద్వారానైనా ప్రజలకు క్షమాపణ చెపితే రాబోయే రోజుల్లో ఒకటో అరో సీట్లు వస్తాయి. ఇలాగే అబద్ధాలు చెబితే వచ్చే స్థానిక ఎన్నికల్లో ఒక్క వార్డు మెంబరు సీటు కూడా రాదు.

గొర్రెల పంపిణీ, బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్లపై విచారణకు సిద్ధమా?భారాస ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగినట్లు నివేదిక వచ్చింది. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అబద్ధాలతో.. ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారు. మభ్యపెట్టాలని చూస్తే ప్రజలు నమ్మరు. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ప్రజలు బుద్ధిచెప్పినా ఆ పార్టీ నేతల్లో ఎలాంటి మార్పు రాలేదు. అవే అబద్ధాలు చెబుతున్నారు. రూ.లక్షల కోట్ల విలువైన అవుటర్ రింగు రోడ్డును రూ.7 వేల కోట్లకు తెగనమ్మారు. గొర్రెల పథకం పేరుతో రూ.కోట్లు దండుకున్నారు. అక్రమార్కుల మధ్య పంపకాల్లో తేడాలు రావడంతో ఇది బయటపడింది. పోలీసులు కేసులు నమోదు చేశారు. ఏసీబీ అధికారులు పైపైన విచారణ చేస్తేనే రూ.700 కోట్ల కుంభకోణం జరిగినట్లు తేలింది. దీనిపై ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) రంగంలోకి దిగింది. బతుకమ్మ పండగ సెంటిమెంటును అడ్డం పెట్టుకునీ దోపిడీ చేశారు. నేతన్నలకు సాయం చేస్తామని చెప్పి సూరత్ నుంచి కిలోల లెక్కన చీరలు తెచ్చి పంపిణీ చేశారు. వాటి నాణ్యతను చూసిన ఆడపడుచులు ధరించలేదు. పొలాలకు రక్షణగా కట్టారు. కొన్ని ప్రాంతాల్లో తగలబెట్టారు.

**పాలమూరులో ఒక్క ప్రాజెక్టూ చేయలేదు..**

కాళేశ్వరం ప్రాజెక్టుకు చేసిన ఖర్చును ఇష్టమొచ్చినట్లు చెబుతున్నారు. అప్పుల గురించీ చెబుతున్నారు. అమ్ముకున్న లెక్కలు చెప్పటం లేదు. వాటినీ తీద్దాం. రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్ముకుని.. ఆ జిల్లాకు చుక్క నీరు కూడా ఇవ్వలేదు. 2009లో పాలమూరు ప్రజలు భుజాలపై మోసి.. కేసీఆర్‌ను ఎంపీగా గెలిపించారు. అయినా ఒక్క నీటి ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదు. పాలమూరు ప్రజల వలస జీవితాలు మరింత దయనీయంగా మారాయి. గడిచిన పదేళ్ల కాలంలో మరీ అన్యాయం చేశారు. పదేళ్ల కాలంలో రూ.17.5 లక్షల కోట్ల నుంచి రూ.20 లక్షల కోట్ల వరకు భారాస ప్రభుత్వం ఖర్చు చేసింది. అయినా పాలమూరుకు మేలు జరగలేదు. రంగారెడ్డి జిల్లా కూడా మోడువారిపోయింది. మూడు వేల టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో కలిసినా పర్వాలేదు.. చుక్క నీరు ఇవ్వకూడదన్న దుర్మార్గపు ధోరణితో భారాస ప్రభుత్వం వ్యవహరించింది. భారాస హయాంలో నిజాయతీగా పాలన అందించి ఉంటే బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్లు, గొర్రెల పంపిణీపై విచారణకు సిద్ధంగా ఉన్నారా?" అని ముఖ్యమంత్రి సవాల్ చేశారు.

# మేం ఒప్పుకోలేదు

- మొదటి పేజి తరువాయి

మోటార్లకు మీటర్లు పెట్టే కుట్రను కాంగ్రెస్ ప్రభుత్వమే చేస్తున్నదేమోనని అనుమానంగా ఉందని చెప్పారు. తమ హయాంలో కనీసం ఒక్క స్మార్ట్ మీటర్ కూడా పెట్టలేదని, రైతుల ప్రయోజనాలే తమకు ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రధాన ప్రతిపక్షానికి మైక్ కూడా ఇవ్వకుండా, స్పష్టత తీసుకోకుండా సభను వాయిదా వేసుకొని పారిపోయారు.. ఇది చాలా దుర్మార్గమని పేర్కొన్నారు. శనివారం శాసనసభలో బడ్జెట్‌పై సాధారణ చర్చకు అనుమతించిన సందర్భంగా, సభ వాయిదా అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్‌లోనూ హరీశ్‌రావు మాట్లాడారు."కేంద్ర ప్రభుత్వం 2017 జనవరి 4న పంపించిన నోట్‌లో.. ఇప్పటికే ఉన్న మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లు పెట్టాలనే ఉంది తప్ప.. వ్యవసాయ మోటార్లకు మీటర్లు అని లేదు. ఉదయ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెట్టి.. 27 రాష్ట్రాలను ఇందులో చేర్చింది. కాంగ్రెస్ పార్టీ పాలిత హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్‌లతోపాటు తెలంగాణ కూడా చేరింది. నేను చెబుతున్న నోట్ 2021 జూన్ 9 నాటిది. ఇందులో 'ఏ రాష్ట్రాలైతే ఎఫ్‌ఆర్‌బీఎంలో అనుమతించిన దాని కన్నా 0.5 శాతం అదనంగా అప్పు తీసుకోవాలనుకుంటున్నాయో.. మీ ప్రతిపాదనలు పంపండి. మేం మీకు వరుసగా రుణాలు ఇస్తాం' అని ఉంది. మేం చేరబోమని ఆనాడే స్పష్టం చేశాం. ఒకవేళ ఆ పథకంలో చేరి ఉంటే.. నాలుగేళ్లలో రాష్ట్రానికి రూ.30 వేల కోట్ల అప్పులు తీసుకోవడానికి అవకాశం ఉండేది. విద్యుత్ సంస్కరణలు అమలు చేయవద్దని, వ్యవసాయ బావులకు మీటర్లు పెట్టవద్దన్న ఉద్దేశంతో దీనికి మేం ఒప్పుకోలేదు. వ్యవసాయ మీటర్లు పెట్టడానికి మేం అంగీకరించి.. సంతకాలు పెట్టామని సీఎం తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. నేను చెప్పింది ఒకటి. ముఖ్యమంత్రి మాట్లాడింది ఇంకోటి. మసిపూసి మారేడుకాయ చేసే ప్రయత్నం చేశారు.

**రాజకీయ ప్రసంగంలా రాష్ట్ర బడ్జెట్**

రాష్ట్ర బడ్జెట్ అంతా రాజకీయ ప్రసంగంలా ఉంది. ప్రభుత్వానికి విజన్ లేదు. ప్రతిపక్షంపై విస్తృత విమర్శలు మాత్రమే ఉన్నాయి. ఆదాయం పెంచుతామని చూపారు. ఎలాగో చెప్పలేదు. గతంలో రూ.6,000 కోట్లకు భూములను ప్రభుత్వం అమ్మితే ఎలా విక్రయిస్తారంటూ రేవంత్‌రెడ్డి, భట్టి, శ్రీధర్‌బాబు రాద్ధాంతం చేశారు. ఈ బడ్జెట్‌లో రూ.10,000 కోట్లకు భూములు విక్రయించి ఆదాయాన్ని రాబడతామంటున్నారు. సాధ్యం కాని రీతిలో ఆదాయాన్ని సమకూర్చుకుంటామని ఆర్థిక మంత్రి భట్టి ప్రసంగంలో చెప్పారు. రాష్ట్రానికి నిధులివ్వకుండా కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని అసెంబ్లీలో తీర్మానం చేశాం. బడ్జెట్‌లో మాత్రం కేంద్రం నుంచి భారీగా నిధులు సమీకరిస్తామన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో రూ.9,729 కోట్లు పేర్కొనగా ఈ ఏడాది రూ.21,216 కోట్లు వస్తాయంటున్నారు.అన్ని రాష్ట్రాలకు కలిపి కేంద్ర ప్రాయోజిత పథకం కింద గత బడ్జెట్‌లో రూ.4.60 లక్షల కోట్లు ప్రకటిస్తే.. ఈసారి రూ.5.06 లక్షల కోట్లకు పెంచింది. రూ.45,000 కోట్లు పెంచితే ఒక్క తెలంగాణకు రూ.12,000 కోట్లు అదనంగా ఎలా వస్తాయో చెప్పాలి. పన్నుల ఆదాయం రూ.26,383 కోట్లుగా చూపారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్లశాఖ ద్వారా రూ.18,244 కోట్లు వస్తుందంటున్నారు. గతంకన్నా ఇది రూ.4,000 కోట్లు అదనం. కానీ కొంతకాలంగా రిజిస్ట్రేషన్లు తగ్గుతున్నాయి. ఎక్సైజ్‌శాఖ ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో రూ.19,884 కోట్ల ఆదాయం వస్తే.. ఈదఫా రూ.25,618 కోట్లు వస్తుందంటున్నారు. అంటే, వీధివీధికీ బెల్ట్ షాపులు పెడతారా? బీర్లు, విస్కీల ద్వారా కూడా ఆదాయం పెరుగుతుందని చెప్పారు. వాటి ధరలు పెంచుతున్నారా? పన్నేతర ఆదాయం కూడా రూ.23,819 కోట్ల నుంచి రూ.35,208 కోట్లు వస్తుందంటున్నారు. నిర్మాణాలు.. ఇసుక, స్టీలు విక్రయాలు తగ్గుతున్నాయి. అంత ఆదాయం ఎలా వస్తుంది? సభకు చెప్పకూడనంతటి బ్రహ్మరహస్యం ఏమైనా ఉందా?

# నవంబరు నుంచి పోలవరం పనులు

- మొదటి పేజి తరువాయి

కార్యాలయంలో కేంద్రమంత్రిని కలిశారు. ప్రాజెక్టు స్థితిగతులపై 45 నిమిషాలు చర్చించారు. అనంతరం విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టులో తొలి, మలిదశలు అంటూ ఏవీ లేవని, పనుల వెసులుబాటు కోసం తొలుత ఒకస్థాయి వరకు ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. తొలిదశకు నిధులు మంజూరు చేయడానికి పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు (పీఐబీ) అనుమతులు ఇచ్చిందని, ఆ ప్రతిపాదనలు క్యాబినెట్‌కు వెళ్లాల్సి ఉందని తెలిపారు. మంత్రివర్గం ఆమోదముద్ర వేస్తే నిధులు విడుదలవుతాయని వెల్లడించారు.

**డయాఫ్రం వాల్ నిర్మాణానికి 2 సీజన్లు**

'ఆలస్యం చేస్తే సీజన్ వృథా అవుతుంది కాబట్టి నవంబరులో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం మొదలుపెట్టాలని కేంద్ర మంత్రికి చెప్పాం. దీనిపై మంత్రివర్గ తీర్మానం పంపాలని కోరడంతో ప్రత్యేకంగా క్యాబినెట్ సమావేశం పెట్టి తీర్మానం చేశాం. దాని ప్రతిని కేంద్రమంత్రికి అందించాను. ఇప్పుడు కొత్త డయాఫ్రం వాల్‌ను ఖరారుచేయాలి. దానిపై నిర్ణయం తీసుకున్న తర్వాత నిర్మాణానికి అవసరమైన యంత్రాలను మోహరించాలి. ఇవన్నీ పూర్తయితేనే నవంబరులో పనులు ప్రారంభించడానికి వీలవుతుంది. డయాఫ్రం వాల్ పూర్తి కావడానికి రెండు సీజన్లు పడుతుంది. కాఫర్ డ్యాంలో సీపేజీని కనిష్ఠ స్థాయికి తీసుకొచ్చి, వచ్చిన నీటిని ఎత్తిపోసి, డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని పూర్తి చేస్తాం. ఒకసారి సీపేజీని నియంత్రించి, ఎత్తిపోయడం మొదలుపెడితే పనులు నిరంతరం కొనసాగి రెండు సీజన్ల కంటే ముందే డయాఫ్రం వాల్ పూర్తి చేయడానికి వీలవుతుంది. ఒకటిన్నర సీజన్‌లో ఇది పూర్తయితే, ఆ తర్వాత మిగిలిన సీజన్లలో ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం కట్టేయొచ్చు' అని చంద్రబాబు పేర్కొన్నారు.

**విభజన చట్టంలో చెప్పిందే ఇచ్చారు..**

కేంద్రం తాజా బడ్జెట్‌లో.. విభజన చట్టంలో ఇచ్చిన హామీలకే నిధులు కేటాయించింది తప్ప ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లు కొత్తగా ఏమీ ఇవ్వలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'నీతిఆయోగ్ పాలకమండలి సమావేశంలో.. రాష్ట్ర పరిస్థితి, పదేళ్లుగా జరిగిన పరిణామాలను చెప్పాను. విభజన చట్టంలో ఇచ్చిన హామీలను కేంద్రం ఆమోదించినందుకు ధన్యవాదాలు తెలిపాను. ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్ అప్పట్లో హామీ ఇచ్చింది.

# పులివర్తి నానిపై దాడి కేసులో... మోహిత్‌రెడ్డి అరెస్టు

- మొదటి పేజి తరువాయి

నియోజకవర్గ పరిధిలో పెద్దఎత్తున అల్లర్లు చెలరేగాయి. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూంల పరిశీలనకు వెళ్లిన చంద్రగిరి తెదేపా అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం జరిగింది. ఈ కేసులో ఇప్పటికే 34 మందిని అరెస్టుచేశారు. ఇప్పుడు మోహిత్‌రెడ్డి వంతు వచ్చింది. నానిపై నాటి వైకాపా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఆయన తనయుడు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్‌రెడ్డికి చెందిన అనుచరులు భానుకుమార్‌రెడ్డి, గణపతితోపాటు పలువురు దాడి చేశారు. మారణాయుధాలు, రాళ్లు, బీరు సీసాలతో దాడికి తెగబడ్డారు. నానితోపాటు ఆయన డ్రైవర్, గన్‌మెన్‌పై సుత్తితో విచక్షణా రహితంగా దాడిచేశారు. గన్‌మెన్ తేరుకుని గాల్లోకి కాల్పులు జరపగా నిందితులు పరారయ్యారు. ఘటనలో పులివర్తి నాని భుజం, కాలికి.. గన్‌మెన్ తలకు గాయాలయ్యాయి. ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారడంతో అల్లర్లపై నివేదిక కోరుతూ అప్పట్లో రాష్ట్ర ఎన్నికల సంఘం.. సిట్ ఏర్పాటు చేసింది. తొలుత 16 మంది నిందితులను గుర్తించి 15 మందిని అరెస్టు చేశారు. తర్వాత 37 మంది నిందితులు ఉన్నట్లు గుర్తించారు. 34 మందిని అరెస్టు చేశారు. 37వ నిందితుడిగా మోహిత్‌రెడ్డి పేరును చేర్చిన నేపథ్యంలో ఆయన ఇటీవల ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా అక్కడ చుక్కెదురైంది.

**చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి**

**లుక్‌అవుట్ నోటీసులు జారీచేసి..**

దాడికి ప్రధాన సూత్రధారి మోహిత్‌రెడ్డి అని పేర్కొంటూ పులివర్తి నాని ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరును పోలీసులు చేర్చారు. విదేశాలకు పారిపోకుండా లుక్‌అవుట్ నోటీసులు జారీచేశారు. శనివారం బెంగళూరు నుంచి దుబాయ్ వెళ్లబోతుండగా విమానాశ్రయ భద్రతా సిబ్బంది గుర్తించి, స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు తిరుపతి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వెళ్లి అరెస్టు చేశారు. ఆదివారం తెల్లవారుజామున మోహిత్‌రెడ్డిని తిరుపతి తీసుకువచ్చే అవకాశం ఉంది.

# కేసీఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారు... అవకాశవాద పార్టీలు

: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ బాటలోనే నడుస్తున్నా రని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. బ్రోకర్లకు కమీషన్లు ఇచ్చి మర్చంట్ బ్యాంకర్స్ ద్వారా అధిక వడ్డీలకు వేలాది కోట్ల రూపాయల అప్పులు తెచ్చే కుట్రలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని విమర్శించారు. దీంతో రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం పడుతుందన్నారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ బడ్జెట్, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు... అన్నీ గాడిద గుడ్డే అన్నారు. 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలూ గాడిద గుడ్డే అన్నారు. నీతి అయోగ్ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరుకాకపోవడం దుర్మార్గమన్నారు. భారత్‌ను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడం, కేంద్ర రాష్ట్ర సంబంధాల బలోపేతమే లక్ష్యంగా నీతి అయోగ్ సమావేశం జరుగుతుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవకాశవాద పార్టీలు అని విమర్శించారు. అవకాశం వస్తే కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం అవడం ఖాయమని జోస్యం చెప్పారు. కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయన్నారు.

# ప్రజల మీద పన్నులు వేయం

- మొదటి పేజి తరువాయి

అధికారంలో ఉండడానికి రాలేదు. ప్రజలకు చెప్పిన ప్రతి వాగ్దానం నెరవేరుస్తాం. మరో ఇరవై ఏళ్లు కాంగ్రెస్ పార్టీనే ఈ రాష్ట్రంలో అధికారంలో ఉంటుంది. భారాస పదేళ్లపాటు పాలన చేసి, చెప్పిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా పూర్తి చేయలేదు. ఆ ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు ప్రవేశపెట్టిన బడ్జెట్ వాస్తవాలకు దూరంగా ఉంది. గొప్పల కోసం అయితే మేం కూడా రూ.3.50 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టేవాళ్లం. మా ప్రభుత్వం అన్ని కోణాల్లో ఆలోచించి ప్రజల అవసరాలు, ఆకాంక్షల మేరకు బడ్జెట్‌ను తెచ్చింది. మాది 100% వాస్తవిక పద్దు. రాష్ట్రంలో సొంతిల్లు లేని వాళ్లు ఒక్కరు కూడా ఉండకూడదనేది మా లక్ష్యం. శాసనసభ సమావేశాల తర్వాత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాలను రూపొందిస్తాం.

**రుణమాఫీని సుసాధ్యం చేశాం**

మా బడ్జెట్లో వ్యవసాయానికి రూ.72 వేల కోట్లకుపైగా ప్రతిపాదించాం. అసాధ్యం అన్న రుణమాఫీని సుసాధ్యం చేశాం. భారాస ప్రభుత్వం రైతుబంధు పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. ప్రతిపైసా అర్థవంతంగా ఖర్చు చేయడానికి రైతు భరోసా అంశాన్ని ప్రజల వద్దకే తీసుకెళ్లాం. వారి సూచనలతో మార్గదర్శకాలు తయారుచేసి కచ్చితంగా 100% రైతు భరోసాను అమలు చేస్తాం. భూమిలేని నిరుపేద కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని బడ్జెట్లో ప్రతిపాదించాం. ఇది విప్లవాత్మకమైన నిర్ణయం.

**రాజధానికి పెద్దపీట**

రాజధాని అభివృద్ధికి రూ.పది వేల కోట్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఆది నుంచి కాంగ్రెస్ చేసిన అభివృద్ధి వల్లే హైదరాబాద్‌కు వెల్లువలా పెట్టుబడులు వచ్చాయి. హైదరాబాద్‌కు రావాల్సిన నీళ్లను మధ్యలోనే గండిపెట్టి గజ్వేల్‌కు తరలించుకుపోయారు ఆనాటి భారాస పాలకులు. మళ్లీ తామే హైదరాబాద్‌ను అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరం. మూసీ పునరుద్ధరణ ద్వారా నగరం దేశానికి తలమానికంగా మారుతుంది. పాతనగరాన్ని తీర్చిదిద్దుతాం.

# తెలంగాణ గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ

- మొదటి పేజి తరువాయి

1957 ఆగస్టు 15న జన్మించిన ఆయన త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా 2018 నుంచి 2023 వరకు పని చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. ఆయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో భాజపాలో చేరారు. తెలంగాణ భాజపా నేత ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులుకాగా, ఆ రాష్ట్రానికి చెందిన నాయకుడు తెలంగాణ గవర్నర్‌గా రావడం విశేషం.

ఝార?ండ్ గవర్నర్‌గా పని చేస్తూ తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్రకు బదిలీ చేసింది. ప్రస్తుతం ఈ స్థానంలో ఉన్న రమేష్ బైస్‌ను తప్పించింది.

రాజస్థాన్ గవర్నర్‌గా మహారాష్ట్ర మాజీ స్పీకర్ హరిభావ్ కిషన్‌రావ్ బాగ్డేని నియమించింది. ఈ స్థానంలో ఉన్న సీనియర్ నేత కల్‌రాజ్ మిశ్రాను తప్పించింది.

రాజస్థాన్ భాజపా సీనియర్ నాయకుడు ఓం ప్రకాశ్ మాథుర్‌ను సిక్కిం గవర్నర్‌గా నియమించింది. ఈ స్థానంలో ఉన్న లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యను అస్సాం గవర్నర్‌గా బదిలీ చేసింది. ఆయనకు మణిపుర్ గవర్నర్‌గానూ అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుతం మణిపుర్ గవర్నర్‌గా ఉన్న అనసూయ ఉయికేను తప్పించింది.

బరేలీ నుంచి 1989 నుంచి వరుసగా (2009-2014 మినహాయించి) 2019 వరకూ గెలుపొందుతూ వచ్చిన యూపీకి చెందిన కేంద్ర మాజీమంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్‌ను ఝార?ండ్ గవర్నర్‌గా నియమించింది.

అస్సాం మాజీ ఎంపీ రమెన్ డేకాను ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా నియమించింది. ఆ స్థానంలో ఉన్న బిశ్వభూషణ్ హరిచందన్ పదవీ కాలం పూర్తయింది.

కర్ణాటక మాజీ మంత్రి సీహెచ్.విజయశంకర్ మేఘాలయ గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈ స్థానంలో ఉన్న ఫగు చౌహాన్‌ను కేంద్రం తప్పించింది.

అస్సాం గవర్నర్ గులాబ్‌చంద్ కటారియాను పంజాబ్ గవర్నర్‌గా, కేంద్ర పాలిత ప్రాంతం చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించింది. ఇప్పటివరకు ఈ బాధ్యతలను అదనంగా నిర్వర్తించిన పంజాబ్ గవర్నర్ బన్వారీలాల్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు.

1979 బ్యాచ్ ఐఏఎస్ అధికారి కె.కైలాసనాథన్ పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులయ్యారు. గుజరాత్ సీఎంగా మోదీ పనిచేసినప్పుడు ముఖ్య కార్యదర్శిగా వ్యవహరించారు. ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులకూ ఆయన ప్రధాన ముఖ్య కార్యదర్శిగా వ్యవహరించారు. మొత్తం 11సార్లు ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పదవీ కాలాన్ని పొడిగించింది. 2024 జూన్ 30న ఆ పదవీకాలం పూర్తి కావడంతో ఇప్పుడు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమించింది.

## గోదావరి ఉగ్రరూపం

- మొదటి పేజి తరువాయి

కొన్ని గ్రామాలు, భద్రాచలం పట్టణంలో పలు కాలనీల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. స్థానిక కొత్త కాలనీ, ఏఎంసీ కాలనీల్లోకి నీరు చేరడంతో 200 మందిని పునరావాస కేంద్రానికి తరలించారు. ఈ నెల 23న మొదటిసారి నది నీటిమట్టం అత్యధికంగా 50.90 అడుగులకు చేరుకుంది. 24 నుంచి క్రమంగా వరద తగ్గింది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో మళ్లీ నదిలో ప్రవాహం పెరిగింది. భద్రాచలం నుంచి దుమ్ముగూడెం వెళ్లే ప్రధాన రహదారిపై వరద చేరడంతో రాకపోకలు ఆగిపోయాయి. విజయవాడ-జగ్దల్‌పుర్ జాతీయ రహదారిలో స్థానిక శిశు మందిర్ వద్ద రోడ్డుపై అడ్డుగా కట్టను నిర్మించడంతో భద్రాచలం నుంచి ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశాలకు వెళ్లే దారి మూతపడింది. శ్రీరామసాగర్ జలాశయంలోకి శనివారం సాయంత్రానికి 30,554 క్యూసెక్కుల ప్రవాహం కొనసాగుతోంది. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా.. 31.255 టీఎంసీలకు చేరింది.

**శ్రీశైలంలోకి 4.12 లక్షల క్యూసెక్కుల వరద**

కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో ఎగువ ప్రాజెక్టులైన ఆలమట్టి, నారాయణపూర్‌లకు భారీ వరద వస్తోంది. దీంతో దిగువకు మూడు లక్షల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జూరాల నుంచి శ్రీశైలం వైపు 3.16 లక్షల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. తుంగభద్ర ప్రాజెక్టు నుంచి సైతం 1.58 లక్షల క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. మొత్తంగా కృష్ణా, తుంగభద్రల ప్రవాహం కలిసి శ్రీశైలం వద్ద 4.12 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. రోజుకు దాదాపు 35 టీఎంసీల సామర్థ్యమున్న ప్రవాహం శ్రీశైలంలోకి చేరుతోంది. ఈ జలాశయం గరిష్ఠ నీటిమట్టం 885.00 (215.8072 టీఎంసీలు) అడుగులు కాగా... శనివారం రాత్రి 9 గంటలకు 867 అడుగుల(130 టీఎంసీలు)కు చేరింది. మరోవైపు శ్రీశైలం నుంచి 53 వేల క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం ప్రస్తుత నీటిమట్టం 507.60 (127.798 టీఎంసీలు) అడుగులకు చేరింది. సాగర్ జలాశయ గరిష్ఠ నీటిమట్టం 590.00 (312.505 టీఎంసీలు) అడుగులు.

## వరద బాధితులకు పునరావస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి.

- గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు పాలు గుడ్లు పంపిణీ చేయాలి.
- ప్రతి కేంద్రం వద్ద హెల్త్ క్యాంప్ నిర్వహణ చేయాలి.
- వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అండగా బిఆర్ఎస్ కార్యకర్తలు వరద సహాయ చర్యలో పాల్గొని వరద బాధితులకు అండగా ఉందాం.
- ఆకోజు సునీల్ కుమార్..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 27,**భద్రాచలం... గోదావరికి వరద పెరుగుతున్న సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాటు చేస్తున్న గోదావరి వరద బాధితుల కేంద్రాలను బాధితులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు పాలు గుడ్లు, పోషకాహారం అందించాలని వరదల వల్ల నష్టపోతున్న రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల నాయకులు ఆకోజు సునిల్ కుమార్ అన్నారు. భద్రాచలం పట్టణంలో వరద ప్రభావిత కాలనీలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వరద సహాయ చర్యలో పాల్గొని బాధితులకు అండగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన వరద బాధితులకు 10,000 రూపాయలు నష్టపరిహారం పెంచి నేడు ప్రభుత్వం ఇవ్వాలని కోరారు..

ఈ కార్యక్రమంలో ఐనాల రామకృష్ణ,దానియేలు ప్రదీప్,లక్ష్మణ్,బడిశా నాగరాజు, చిట్టిమల్ల అనిల్,జల్లి రామకృష్ణ,తెల్లం రాణి,యాదామని తదితరులు ఉన్నారు

## సెక్రెటరీ అధ్యక్షతన పోలంపల్లిలో మొక్కల పంపిణీ




**సీ కే న్యూస్ చేగుంట జులై 27 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )**శనివారం 27 7 2024 నాడు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన గ్రామసభ. చేగుంట మండల్ పోలంపల్లిలో గ్రామ సెక్రెటరీ ఆధ్వర్యంలో నిర్వహించారు మరియు చెట్ల పంపిన చేశారు. గ్రామ సెక్రెటరీ వెంకటేష్ మాట్లాడుతూ గత మూడు రోజుల ముందు నేను బదిలీపై పొలంపల్లి గ్రామానికి రావడం జరిగింది మరియు ఈ యొక్క గ్రామంలో ఉన్న గవర్నమెంట్ ఎంప్లాయిస్ తో వారి సలహాలు నాకు ఇవ్వాలి .అలానే మీకు ఏమైనా సమస్యలు ఉంటే నా వద్దకు తీసుకురావాలని సూచించారు. ప్రతి ఒక్కరం కలిసికట్టుగా ఈ యొక్క గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని. కోరుతూన.నా వంతు సహాయ సహకారాలు మీకు ఎప్పుడైనా ఉంటాయని వారు చెప్పారు ఈ వర్షాకాలం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు. ముఖ్యంగా మన ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి మరియు నీటిని ప్లాస్టిక్ వస్తువులు లో గాని లబ్బర్ లో వస్తువులలో గాని నిలువ ఉండ కుండా చూసుకోవాలి .మరి ముఖ్యంగా నీళ్లను వేడి చేసుకొని త్రాగాలని .అలానే ప్రతి ఒక్కరు చెట్లు నాటలని.వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ వెంకటేశం.అంగన్వాడి టీచర్ మమత. ఏఎన్ఎం. కిరణ్ కుమారి. ఆశ వర్కర్ లక్ష్మి. సి ఎ రాజేశ్వరి. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్. శ్రీకాంత్. వివిధ పార్టీల నాయకులు. కొండి శ్రీనివాస్ ర్యాపాకుల.చంద్రశేఖర్ గౌడ్. గ్రామ వాటర్ మేన్ సత్తయ్య రమేష్. మహిళా గ్రూపు సంఘాలు. భారతి శంకరమ్మ. నర్మమ .తదితరులు పాల్గొన్నారు

## కార్గిల్ సైనిక, సింగరేణి ఆపరేటర్లు వాసుదేవన్, దొరై రాజ్ ల వృత్తి నైపుణ్యత స్ఫూర్తితో పని చేయాలి.

- పదవీ విరమణ కార్మికుల ఆత్మీయ సత్కార సభలో డిప్యూటీ మేనేజర్ మాలోత్ నాగేంద్ర పిలుపు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 27,**వాసుదేవన్, దొరై రాజ్ ల వృత్తి నైపుణ్యత స్ఫూర్తితో పని చేయాలని పీకే ఓసి డిప్యూటీ మేనేజర్ రిలే సి ఇన్ చార్జ్ మాలోత్ నాగేంద్ర పిలుపునిచ్చారు, పీకే ఓసి సెక్షన్ 2 లో జరిగిన రిలే సి షావేల్ ఆపరేటర్లు వాసుదేవన్, దొరై రాజ్ లు ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో సహెూద్యోగులు ఏర్పాటుచేసిన ముందస్తు పదవీ విరమణ ఆత్మీయ సత్కార సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, జూలై 26 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న దేశ సైనికులుగా పాతికేండ్ల పాటు సింగరేణి సంస్థకు అంకితభావంతో పనిచేసిన ఉత్తమ ఉద్యోగులుగా "కార్గిల్ యుద్ధ వీరులు-సింగరేణి ఉత్తమ ఆపరేటర్లు"గా వారి వృత్తి నైపుణ్యతను స్ఫూర్తిగా తీసుకొని కొత్త తరం ఉద్యోగులు పనిచేయాలని ఆయన కోరారు, ఈ సందర్భంగా ఇరువురి సేవలను కొనియాడారు ,అనంతరం అధికారులు, సూపర్వైజర్లు కార్మికులు శాలువా పూలమాల తో ఇరువురు ఆపరేటర్లను ఘనంగా సత్కరించారు, సన్మాన గ్రహీతలు షిఫ్ట్ ఉద్యోగులందరి కీ సహపం క్తి భోజనాలను ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో అండర్ మేనేజర్ లు భూక్య రాందాస్, బుడ్డి బాబ్జి , హెడ్ ఓవర్ మెన్ లు కోలా వెంకటేశ్వర్లు,దేవేష్, రవిచంద్ర, ఫిట్టర్లు బీ వీఎస్ మూర్తి, మానిటర్ ఎస్ టి ఆర్ నాయుడు (మాజీ సైనికులు) ఆపరేటర్లు ఆకారపు సమీంద్రాచారి , యం అంజయ్య, ఎం సురేష్ (మాజీ సైనికులు) పొదెం శ్రీనివాస్, శనిగరపు కుమారస్వామి, ఈ యాకయ్య, కిషన్, ఆశీర్వాదం,అజీమియా,ఎం చేరాలు,సిహెచ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత పరిష్కారం చూపాలి.

- కరకట్ట ఎటపాక భూభాగంలోని స్లూయిజ్ లు లీకు కాకుండా ఆంధ్ర అధికారులతో చర్చించాలి.
- పునరావాస కేంద్రాలలోని వరద బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి.
- ముంపు గురైన కుటుంబాలకు పదివేల రూపాయలు నష్టపరిహారం అందించాలి.
- సహాయక చర్యల్లో పాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 27,**కరకట్ట ఎటపాక భూ భాగంలోని స్లూయిజులు లీకు కావడంతో మరియు వర్షపు నీరు బ్యాక్ వాటర్ తో భద్రాచలం పట్టణంలోని ఏఎంసి కాలనీ అశోక్ నగర్ కొత్త కాలనీలు ముంపుకు గురి అయారు. ముంపు గురైన ఏఎంసీ కాలనీలో ప్రజలను అధికారులతో మాట్లాడి పునరావాస కేంద్రాలకు వరద ముంపు బాధితులకు అండగా సిపిఎం నాయకులు కార్యకర్తలు వరద సహాయక చర్యల్లో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు మాట్లాడుతూ గోదావరి వరద ముంపు నుండి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. గత రాత్రి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో వచ్చిన వర్షపు వరద నీటితో పాటు కరకట్ట ఎటపాక భూభాగంలోని స్లూయిజులు లీక్ అవడంతో గోదావరి వరద నీరు పట్టణంలోకి ప్రవేశించి కాలనీలు ముంపుకు గురి కావడం జరిగిందని అన్నారు. తక్షణమే జిల్లా అధికారులు ఆంధ్ర ప్రాంత అధికారుల తో చర్చించి కరకట్ట ఆంధ్ర ప్రాంతం భూభాగంలోని స్లూయిజులు లీకు కాకుండా వెంటనే చర్యలు చేపట్టేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి ఫోర్ కాస్టును ప్రజలకు తెలియజేసి అప్రమత్తం చేయాలని వారు కోరారు. పునరావాస కేంద్రాలకు తరలించిన గోదావరి వరద బాధితులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ముంపుకు గురైన కుటుంబాలకు కుటుంబానికి పదివేల రూపాయలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్ స్థానిక నాయకులు యు జ్యోతి, సత్యవతి, నరసింహారావు, సీత , గోవర్ధన ఝాన్సీ, సరోజినీ, పూర్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరిక జారి... జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 27,** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకారంగా గోదావరి పరివాహక ప్రాంతంలో వరద ప్రవాహం క్రమేపి పెరుగుతూ వస్తున్నదని ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల పట్టణం వద్ద శనివారం సాయంత్రం 4:16 గంటలకు నీటి ప్రవాహం 53 అడుగుల స్థాయికి చేరుకోవడంతో మూడవ ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని చెప్పారు. అధికార యంత్రాంగం, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజలు ఇళ్ళ నుండి బయటకి రావొద్దని, అత్యవసర సేవలకు కంట్రోల్ రూము నంబర్లు కు కాల్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## నేడే జటప్రోలు "మాసుం బాబా" ఉర్సు ఉత్సవాలు



- నేటి నుంచి ఉర్సు ఉత్సవాలు ప్రారంభం
- పీఠాధిపతి సయ్యద్ వలి మోహియుద్దీన్

**సీకే న్యూస్ ప్రతినిధి,పెంట్లవెల్లి:**
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో 39 సంవత్సరాలుగా ఘనంగా మాంసుం బాబా ఉర్సు ఉత్సవాలను జరుపుకుంటున్నారు ఈ ఉత్సవాలు మాసుం బాబా తన జీవితకాలంలో ప్రజలకు అనేక సేవలను చేసినందున ఆయనను గొప్పగా గ్రామస్తులు పూజించేవారు ఆయన మరణం అనంతరం గ్రామంలోనే దర్గా కట్టించి ప్రతి సంవత్సరం ఆయన ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించుకుంటున్నారు ప్రస్తుతం నేటి నుంచి ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయని దర్గా కమిటీ పీఠాధిపతి సయ్యద్ వలి మోహియుద్దీన్ తెలిపారు కేవలం నాగర్ కర్నూల్ జిల్లా ప్రాంత వాసులు మాత్రమే కాకుండా ఈ దర్గా గందోత్సవ, దిపోత్సవ కార్యక్రమాలకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కర్నూల్ జిల్లా ప్రజలు, హైదరాబాద్ నుంచి ,ఇలా అనేక ప్రాంతాల వారు ఈ దర్గా సందర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడానికి హాజరవుతారని కమిటీ సభ్యులు తెలిపారు ఈ దర్గా ఉత్సవాలప్పుడు మాత్రమే కాకుండా ప్రతిరోజు ఈ దర్గా సందర్శించుకొని మొక్కులు చెల్లించుకునే వారు వందల సంఖ్యలలో



వస్తు ఉంటారని గ్రామస్తులు కమిటీ పాలక సభ్యులు తెలిపారు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా లోనే అతిపెద్ద ప్రాచీనమైన దర్గాగా ప్రసిద్ధి చెందిందని వారు తెలిపారు మాసుం బాబా దర్గా లో 39 వ ఉర్సు ఉత్సవాలు 28 ఆదివారం నేడు రాత్రి 10 గంటలకు బుర్ద షరీఫ్ ఖాసీఫా ఖాని తర్వాత గంధం ఖాన్ ఖాహే మాసుమీ నుండి బయలు దేరి రాత్రి ఒంటి గంటకు దర్గా షరీఫ్ కు చేరును ఆ తరువాత 29 తేది నాడు సోమవారం ముఖ్య దర్మిక గురు వాల ప్రసంగాలు, ఖవ్వాలి కార్యక్రమాలు జరుగుననీ వారు తెలిపారు ఈ కార్యక్రమం లో జిల్లా ప్రజలు ఇరు ప్రాంతాల భక్తులు అందరు అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా దర్గా కమిటీ మెంబెర్స్ సయ్యద్ నసీరుద్దీన్ , సయ్యద్ కిజరుద్దీన్ ,సయ్యద్ గౌస్ మోహియొద్దీన్ కోరారు కార్యక్రమంలో జనాలు అధిక సంఖ్యలో పాల్గొని మాసుం బాబాను దర్శించుకోవాలని వారు భక్తులకు తెలియజేశారు

## సోమవారం దివ్యాంగుల ఉచిత బస్ పాస్ శిబిరం



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి జులై 27,**ఈ నెల 29.07.2024 తేదీలో దివ్యాంగుల ఉచిత బస్ పాసుల శిబిరం.. టేకులపల్లి బోడు సెంటర్ దివ్యాంగులకు (వికలాంగులకు) ఉచిత బస్సు పాసులు ఇవ్వబడును. ఉదయము 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం కొత్తగూడెం డిపో మేనేజర్ మలగం. దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతుంది... ఈ శిబిరం నిర్వకులు ఇసనపల్లి. శామ్యూల్, బి . నరేందర్ కుమార్ లు తెలియజేసినారు. అర్హులైన దివ్యాంగులు 1) సదరం ధ్రువీకరణ పత్రం జిరాక్స్ 2). ఆధార్ ధ్రువీకరణ పత్రం జిరాక్స్,3). ఒక ఫోటో,4). ఆన్లైన్ చార్జీ కొరకు 50 రూపాయలు వారి వెంట తీసుకు రాగలరు. ఈ వికలాంగుల బస్సు పాస్ ద్వారా తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆర్డినరీ బస్సులలో ఎక్స్ప్రెస్ బస్సులలో డీలక్స్ బస్సులలో 50 శాతం చార్జీతో రాష్ట్రమంతా తిరగవచ్చును. అని వారు తెలియజేసినారు. ఈ అవకాశాన్ని టేకులపల్లి మండలంలో ఉన్న విక లాంగులు అందరూ ఉపయోగించుకోగలరు అని కొత్తగూడెం డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలియజేశారు

## మరణించిన వ్యక్తి కుటుంబానికి.సాహాయం అందించిన కాంగ్రెస్ యువ నాయకుడు.శ్రీకాంత్



**సీకే న్యూస్ చేగుంట జులై 27 రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )**చేగుంట మండల కేంద్రంలో ఇటీవల దొడ్ల యాదమ్మ అనారోగ్యంతో మరణించారు విషయం తెలుసుకొన్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల అనుసారంగా చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయం కింద వారి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ సంద్రుగు వెంకటేష్ ఎర్రం సాయి తదితరులు పాల్గొన్నారు

## కొండాయిగూడెం గ్రామంలో సింగరేణి ఉచిత వైద్య శిబిరం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 27,**సింగరేణి సేవ సమితి మరియు సింగరేణి వైద్య, ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో మణుగూరు మండల రామానుజవరం పంచాయితీ పరిధిలోని కొండాయి గూడెం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు శనివారం నాడు సింగరేణి ఉచిత వైద్య శిభిరం నిర్వహించబడినది.

సింగరేణి యాజమాన్యం తమ వంతు సామాజిక బాధ్యతగా బొగ్గు గనుల పరిసర ప్రాంతాల గ్రామస్తుల కు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న క్రమంలో భాగంగా కొండాయిగూడెం లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్త్రీ, పురుషులు, వృద్ధులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో విచ్చేసి మొత్తం 110 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిభీరంలో సాధారణ వ్యాధులకు ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు బిపి, షుగర్ వ్యాది గ్రస్తులను పరీక్షించి వారికి కూడా వ్యాధి నియంత్రణ మందులు ఇవ్వడం జరిగింది. కొండాయి గూడెం గ్రామంలో కాలువల వద్ద మరియు పరిసర ప్రాంతాలలో దోమల మందు పిచికారి మరియు బ్లీచింగ్ చల్లరు అలాగే సీజనల్ వ్యాధుల నివారణకు స్కూల్ పిల్లలకు అదనంగా మెడిసిన్ అందజేశారు.

ఈ సందర్భంగా ప్రస్తుతం ప్రబల్లుతున్న సీజనల్ వ్యాధుల బారిన పడకుండా పాటించవలసిన పరిసరాల, గృహ మరియు వ్యక్తిగత పరిశుభ్రత తప్పక పాటించవలసిన ఆవశ్యకత పై సింగరేణి వైద్యులు కొండాయి గూడెం గ్రామస్తులకు అవగాహన కలిపించడం జరిగిందని డిజిఎం(పర్సనల్) ఎస్ రమేష్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి మెడికల్ సూపరిండెంట్ శేషగిరి రావు , ఏరియా హాస్పిటల్ సిబ్బంది బి. రూపశ్రీ, పీ. నందిని, శ్రవణ్, మాజీ సేవ కో ఆర్డినేటర్ యండి యూసఫ్, పెద్ద సంఖ్యలో రాజుపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్ని అడ్డంకులు ఎదురైనా సింగరేణి సంస్థను కాపాడుకుంటాం.

**సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి జనక్ ప్రసాద్ భరోసా.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 27,**ఎన్ని అడ్డంకులు ఎదురైనా తెలంగాణ గుండెకాయ సింగరేణి సంస్థను కాపాడుకుంటామని ఐ ఎన్ యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ కార్మికులకు భరోసా ఇచ్చారు, శనివారం ఉదయం ఏరియా ప్రాతినిధ్య సంఘం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి)ఆధ్వర్యంలో మణుగూరులో వివిధ గనులు డిపార్ట్మెంట్ లలో జరిగిన పిట్ మీటింగ్ లలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు, ఓసి 2లో జరిగిన మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ తెలంగాణకు గుండెకాయ దక్షిణాది పరిశ్రమలు ఆయువుపట్టు 40 వేల మందికి ప్రత్యక్షంగా లక్షల మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్న సింగరేణి సంస్థకు బొగ్గు గనులు కేటాయించ కుండా వేలంపాట ద్వారానే బొగ్గు గనులు పొందాలని ఒకవైపు కేంద్రం ఆంక్షలు విధిస్తూనే మరోవైపు సింగరేణి సంస్థను ప్రైవేటీ కరించబోము అని రెండు నాల్కల ధోరణితో అధికార బిజెపి నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు, ఈ నేపథ్యంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా సింగరేణి సంస్థ మనుగడ కొనసాగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ చర్యలు ఉంటాయని సంస్థను కాపాడుకునే విధంగా ఐ ఎన్ టి యు సి కృషి చేస్తుందని కార్మికుల హర్షధ్వానాల మధ్య ఆయన భరోసా ఇచ్చారు, అదేవిధంగా ఆగస్టు నెలలోనే కార్మికులకు లాభాల బోనస్ ఇచ్చే విధంగా ఏర్పాటు తమ సంఘం కృషి చేస్తుందని, ఇప్పటికే ఆ దిశగా ప్రయత్నాలు ప్రారంభించామని, కార్మికులపై భారం పడకుండా ఆదాయపు పన్ను నుండి పెర్క్స్ యాజమాన్యమే జమ చేసేలా చూస్తామని, సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు రెండు సంవత్సరాలకు పరిమితి తోనే ఎన్నికల్లో పాల్గొన్నామని అన్నారు, కార్మిక వర్గానికి కొత్తగూడెంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తున్నామన్నారు , ఇప్పటికే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా రామగుండం ఏరియాలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు పనులు వేగవంతం అయ్యాయని తెలిపారు, నూతన ఉద్యోగ నియామకాల కు సంబంధించి ముప్పయి ఐదు సంవత్సరములు వయోపరిమితిని నలభై సంవత్సరాల కు పెంచడం జరిగిందన్నారు, గత ప్రభుత్వం 425 మంది నియామక పత్రాలు అందజేసిందని ఆ కార్మిక వర్గం ఒకరోజు మస్టర్ వేసుకోగానే వాటన్నిటిని నిలిపి వేసిందని ఆయన వ్యాఖ్యానించారు, ఆనాడు నిలిచిన 425 మందికి నియామక పత్రాలు అందించి సింగరేణిలో ఉద్యోగులు గా సత్వరమే తీసుకునే విధంగా ఐ ఎన్ టి యు సి కృషి చేస్తుందని అన్నారు, ప్లే డే, పీహెచ్ డీ లకు సంబంధించి ఎన్ మైనస్ వన్ ఎత్తివేసేందుకు కృషి చేస్తామని, మణుగూరులో పీకే ఓసి 2 లో కార్మికులపై కార్మికులపై అధికారుల ఒత్తిడి ఎక్కువైందని పద్ధతి మార్చుకోవాలని, లేదంటే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయక తప్పదన్నారు, రక్షణ చర్యలలో భాగంగా పసుపు కార్డు ఎరుపు కార్డు ఆంక్షల చర్యలు సింగరేణి సంస్థ శ్రేయస్సు రీత్యా సరైన చర్య కాదని ఆయన అభిప్రాయపడ్డారు,వెంటనే యాజమాన్యం ఈ చర్యలను ఉపసంహరించుకోవాలని సభాముఖంగా ఆయన డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్ర వేతన సలహా మండలి చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా మణుగూరు సందర్శించిన సందర్భంగా నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో శాలువా పూలమాల తో ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు,ఈ కార్యక్రమంలో ఎస్ సి ఎం ఎల్ యు ప్రధాన కార్యదర్శి చిన్నయ్య త్యాగరాజన్ , మణుగూరు ఏరియా ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు,కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు ఎండి రజాక్ పాషా , పీతాంబరం, ఏరియా ప్రధాన కార్యదర్శి, అసంఘటిత రంగం ఏరియా అధ్యక్షులు సిల్వేరు గట్టయ్య యాదవ్,నాయుడు, షేక్ మస్తాన్, ఎండి షాబుద్దీన్, జయరాజ్, పీకే ఓ సి ఆపరేషన్ విభాగం పిట్ సెక్రటరీ మల్లికార్జున్, సుధాకర్, గుగులోత్ దశరథ్, కృష్ణ చేతన్, రామకృష్ణ, రాము, సంతోష్ చరణ్,యాకయ్య, నాగయ్య, భాగం రవి, ప్రతాప్ రెడ్డి పెద్ద ఎత్తున బ్రాంచ్ కమిటీ నాయకులు కమిటీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# ఘనంగా జటప్రోలు లో కౌడి పీర్ల మొహర్రం



**సీకే న్యూస్ ప్రతినిధి, పెంట్లవెల్లి:** స్థానిక మండల పరిధిలోని జటప్రోలు గ్రామంలో గ్రామ చాకలి కాలనీ కి చెందిన యువకులు మొహరం పండగ పూర్తి అయిన వెంటనే రెండు రోజుల తర్వాత కౌడి పీర్ల ఉత్సవాలను నిర్వహించుకున్నారు గత ఐదు రోజులుగా ఈ ఉత్సవాలు కొనసాగుతున్నాయి శనివారం సాయంత్రం కౌడి పీర్ల ఉత్సవాలు ముగియడంతో కాలనీ యువకులు సంతోషంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని యువకులు నిర్వహించుకుంటున్నారని తెలిపారు

# మిరియం అనాధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**సీకే న్యూస్ వేములపల్లి జూలై 27:**వేములపల్లి మండల పరిధిలోని మిరియం అనాధ ఆశ్రమంలో శెట్టిపాలెం గ్రామ వాస్తవ్యుడైన పోలేటి అశోక్ పుట్టినరోజు సందర్భంగ ఆశ్రమంలోని 50 మంది విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్దమాం చంటి మరియు ఆశ్రమ నిర్వాహకులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# నేడు ఉచిత వైద్య శిబిరం

**పెబ్బేరు జూలై27 (సీ కే న్యూస్)** వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ కేంద్రంలోని నసీం ప్రధమ చికిత్స కేంద్రం వద్ద అదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు డా.కేఎం భాష ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరానికి కర్నూల్ కు చెందిన నడుము మరియు నొప్పి చికిత్స ప్రముఖ వైద్యులు హాజరై ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తారని ఆయన పేర్కొన్నారు. మండల ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా సీ ఆర్ పి ఎఫ్ 86 వ వార్షికోత్సవం.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 27,**శనివారం సీ ఆర్ పి ఎఫ్ 212 బెటాలియన్ ప్రాంగణంలో సీ ఆర్ పి ఎఫ్ 86 వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా మరియు ప్రదర్శనతో జరుపుకున్నారు. బెటాలియన్ అధికారులు మరియు సైనికులు అమరవీరులకు నివాళులర్పించడంతో కార్యక్రమం ప్రారంభమైంది, అనంతరం క్వార్టర్ గార్డు వద్ద కమాండెంట్ గౌరవ వందనం స్వీకరించి సీ ఆర్ పి ఎఫ్ సాధించిన విజయాలను గురించి వివరించారు. సీ ఆర్ పి ఎఫ్ 86వ వార్షికోత్సవాన్ని పురస్కరించు కుని, 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ, అధికారులు, సబార్డినేట్ అధికారులు మరియు సైనికులతో పాటు స్థానిక సివిల్ స్కూల్, ఏటపాక పిల్లలతో కలిసి చెట్ల పెంపకాన్ని నిర్వహించారు. అనంతరం క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 212 బిఎన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ, సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ దినేష్ కుమార్, డిప్యూటీ కమాండెంట్ సునీల్ ఖించి, డాక్టర్ ఎన్. శ్యామ్ కుమార్ మరియు కింది అధికారులు మరియు సైనికులందరూ సమావేశమయ్యారు.



# బి.ఆర్.ఎస్ పదేళ్ల చరిత్రలో లేని కరెంటు కొరత" కాంగ్రెస్ పార్టీకే ఆ ఘనత.!





- "కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరిన హరీష్ రావు"
- "గుప్పెట్లో గూడెం ప్రజల ప్రాణాలు"
- "6 గ్యారంటీలు ఎలాగ ఉన్నాయంటే"అరచేతిలో పోసి మోచేతిదాకా.......చే సామెతకు నిలువెత్తు నిదర్శనమే ఆ ప్రభుత్వం ముచ్చట"
- "బస్సు ఫ్రీ ఏ కానీ' ప్రయాణమే ప్రమాదకరం.!"
- "కరెంటు ఉచితమే.! కానీ కరెంటు వచ్చినప్పుడు"
- "అసలే వరదలు విష కీటకాలతో భయభ్రాంతికి గురవుతున్న ప్రజలకు కరెంటు కొరత తలకి మించిన భారం అవుతుంది"

**"ములుగు జిల్లా సికే న్యూస్ ప్రతినిధి భార్గవ్"**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక తెలంగాణను సాధించిన తర్వాత తెలంగాణలోని ముఖ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం తప్పనిసరి అని భావించిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మహెూన్నతమైన పథకాలతో ప్రజా సమస్యలకు పరిష్కారం వెతుకుతూ అనునిత్యం ప్రజల సమస్యలపై సంబంధిత అధికారులతో చర్చిస్తూ సకాలంలో స్పందించే ఆనాటి. ప్రభుత్వంపై ఈనాడు తెలంగాణలో అధికారాన్ని అధిష్టించిన అధికార ప్రభుత్వం చెప్పే కల్లబొల్లి మాటలకు చెక్ పెట్టిన బి.ఆర్.ఎస్ నాయకుడు అసెంబ్లీలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ముక్కు మీద వేలు వేసుకునేలా చాలెంజ్ చేశారు. అసెంబ్లీలో నా మీద నువ్వు నీ మీద నేను అసెంబ్లీ అధ్యక్షులకి చెప్పడం కాదు, ఇద్దరం కలిసి అసెంబ్లీ గేటు ముందుకి వెళ్దాం.! ప్రజలే చెప్తారు మీ ఎనిమిది నెలల పరిపాలనలో ప్రజలు ఏమి పొందారో, ఏమి కోల్పోయారో, ప్రజలే నిర్ణయిస్తారు. అని తగేసి చెప్పిన బి.ఆర్.ఎస్ నాయకుడు హరీష్ రావు. అంతేకాకుండా కరెంటు కొరత విషయమై ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని విద్యుత్ శాఖ అధికారులను పాత్రికేయులు ప్రశ్నించగా. విద్యుత్ శాఖ సిబ్బంది వెల్లడి చేసిన సమస్య మరింత బాధాకరం. ఇతర సబ్ స్టేషన్ లో ఉన్నటువంటి సిబ్బంది సంఖ్య వేరు. వెంకటాపురం మండలంలో ఉన్నటువంటి విద్యుత్ శాఖ సిబ్బంది సంఖ్య వేరు వెంకటాపురం మండలంలో ప్రజలకు విద్యుత్ సరఫరా అందించే క్రమంలో జరుగుతున్నటువంటి తప్పిదాలకు సిబ్బంది సంఖ్య తక్కువ ఉండడమే కారణం అంటున్న విద్యుత్ శాఖ ఉన్నతాధికారి మాట తీరు. ఇదిలా ఉండగా ములుగు జిల్లా గోదావరి ముప్పు ప్రాంతాలలో తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఇటీవల కురుస్తున్నటువంటి భారీ వర్షాల కారణంగా గోదావరి తల్లి ఉగ్రరూపం దాల్చడంతో వరద లోతట్టు ప్రాంతాలలో. గూడెం ప్రజలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని అధికారుల వైపు ఆశగా ఎదురుచూస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి.

# రుద్రంపూర్ ఐటిఐలో సంబరాలు

**కృతజ్ఞతలు తెలిపిన ఎన్.ఎస్.యు.ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 27,**రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేయాలని తీసుకున్న నిర్ణయంలో భాగంగా ప్రస్తుతమున్న శిక్షణ కార్యక్రమాలు సైతం కొత్తరూపు సంతరించుకోనున్నాయి. రెండుమూడు దశాబ్దాల నుండి కేవలం శిక్షణ కార్యక్రమాలనే ఐటీఐల్లో కొనసాగిస్తుండగా ఇకపై ఏటీసీల్లో సరికొత్త కోర్సులు అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్ తెలిపారు. బడ్జెట్ ఒక్కో ఏటిసి కోసం 4.77 కోట్లను కేటాయించిన నేపథ్యంలో రుద్రంపూర్ ఐటిఐ లో సంబరాలు నిర్వహించారు. బోధన సిబ్బందికి విద్యార్థులకు మిఠాయిలు తినిపించి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం లకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏటిసి లలో కొత్తగా ఆరు రకాల ట్రేడ్లను ఎంపిక చేసి వాటిని ఈ ఏడాది నుంచే ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకోనుందని, జిల్లా కేంద్రంలో ఉన్న రుద్రంపూర్‌లోని ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఐటిఐ) ఇన్నాళ్లు నిధుల లేమితో సతమతం అయిందని, గత కొన్నేళ్లుగా ప్రాక్టికల్స్ చేసేందుకు అవసరమయ్యే రా మెటీరియల్‌కు నిధులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, ఇక్కడ ప్రతి యేటా 564మంది విద్యనభ్యసిస్తుండగా వారందరికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీపి కబురు చెప్పారని అజ్మీర సురేష్ నాయక్ చెప్పారు...

ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.యు.ఐ నాయకులు మాలిక్ దీపక్, కాటి సందీప్, లావుడియా శశివర్ధన్, షేక్ మొహిన్, షేక్ సమీర్, తదితరులు పాల్గొన్నారు...

# బదిలీ పదోన్నతులపై వెళ్తున్న.

**టీచర్ల వీడ్కోలు సన్మాన సమావేశం ఘనంగా నిర్వహించిన గ్రామ పెద్దలు.**




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూలై 27.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామం లో జిల్లా పరిషత్ పాఠశాలలో టీచర్లు ట్రాన్స్ఫర్ అయినవారు హిందీ పండితులు గులాం జిలాని సారు సోషల్ పండితులు గండపాక యాదగిరి సారు మరియు ఎం మనోహర్ సారు మల్లేష్ సారు ట్రాన్స్ఫర్ అయిన సందర్భంగా వారికి గ్రామ పెద్దలు జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు హెడ్మాస్టరు కలసి జ్ఞాపకార్థంగా మెమొంటో అందజేస్తూ సాధారణ వీడ్కోలు సన్మాన కార్యక్రమం శాలువాతో ఘనంగా సత్కరించినారు కార్యక్రమంలో ఉపాధ్యాయ టీచర్లు బృందం మరియు విద్యార్థులు గ్రామ పెద్దలు రాములు గౌడ్ వేల్పుల వెంకటేశం రసూల్ పాల్గొన్నారు

# మిత్రుడి పార్ధీవదేహాన్ని చూసి కన్నీరుగా విలపించిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు..

- అసెంబ్లీ నుండి హుటాహుటీనా తరలివచ్చిన మంత్రి తుమ్మల..
- జక్కంపూడి కృష్ణమూర్తికి నివాళులు అర్పించేందుకు భారీగా తరలివచ్చిన నాయకులు, ప్రజలు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**విగతజీవిగా ఉన్న తన ఆప్తమిత్రుడి పార్ధీవాదేహాన్ని చూసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కన్నీరుమున్నీరుగా విలపించాడు. ఇదే చివరి చూపు అని, ఇక చూసే అవకాశం లేనందునా మంత్రి కళ్ల వెంట నీళ్లు ఆగలేదు. తన మిత్రుడిని కోల్పోయానని విషయం తెలుసుకున్న మంత్రి అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్నప్పటికీ స్నేహం కోసం హుటాహుటినా హైదరాబాదు నుండి తరలివచ్చారు. ఈ ఘటన ఖమ్మం జిల్లా తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ శనివారం తెల్లజాలవారుజామున తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల ఆయనను చూసేందుకు అసెంబ్లీ సమావేశాలు ఉన్నప్పటికీ హుటాహుటిన వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి మంత్రి పూలమాలలు వేసి కంటతడి పెట్టారు. కుటుంబ సభ్యులకు భుజం తట్టి ధైర్యం కల్పించారు. అనంతరం జక్కంపూడి కృష్ణమూర్తి అంతిమయాత్రలో మంత్రి పాల్గొన్నారు. కృష్ణమూర్తి మృతదేహాన్ని చూసేందుకు తల్లాడ మండలంతో పాటు జిల్లా నుండి వివిధ ప్రాంతాల నాయకులు భారీగా తరలివచ్చారు. స్థానిక ప్రజలతోపాటు వివిధ గ్రామాల నుండి ఆయన అభిమానులు కడసారి చూసేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# వరద ముంపు వాటిల్లకుండా ప్రత్యేక జాగ్రత్త.

## తెలంగాణ వ్యవసాయ, మార్కెటింగ్, జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూలై 27,**
గోదావరి వరదలు 75 అడుగులు వచ్చిన భద్రాచలం పట్టణానికి మరియు ఇతర మండలాలకు వరద ముంపు వాటిల్లకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలంగాణ వ్యవసాయ, మార్కెటింగ్, జౌలి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

శనివారం భద్రాచలంలోని గోదావరి వరదల ప్రదేశాల ను మరియు నూతనంగా నిర్మిస్తున్న కరకట్టను పరిశీలించిన అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గోదావరి వరదల సమయంలో సరైన కరకట్ట లేకపోవడం వలన భద్రాచలం పట్టణం, గ్రామాలు ముంపునకు గురి అవుతున్నాయని, ప్రజలు ఎన్నోమార్లు విన్నవించుకున్నారని, వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి భద్రాచలం పర్యటనకు వచ్చినప్పుడు ఆయన దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, గోదావరి వరదలు భద్రాచలం పట్టణంలోకి రాకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేయడంతో కూనవరం రోడ్డులో యుద్ధ ప్రాతిపదికన కరకట్ట నిర్మాణం చేపడుతున్నామని, ప్రస్తుతానికి ఈ యొక్క రోడ్డును మూసివేయడం జరిగిందని వచ్చే సంవత్సరానికి పూర్తిస్థాయిలో కరకట్ట నిర్మాణం పూర్తి చేస్తామని, ప్రస్తుతం 30 గ్రామాలకు లక్ష్మీపురం ద్వారా రోడ్డును పునర్ధరిస్తున్నామని, జిల్లా కలెక్టర్ జితేస్ వి పాటిల్ దగ్గరుండి అన్ని పనులు చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఐదు గ్రామ పంచాయతీలు ఆంధ్రా లోకి వెళ్లిపోయినాయని, ఇరు రాష్ట్రాల ముఖ్య మంత్రులు ప్రత్యేక సమావేశమై ఆ ఐదు గ్రామాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కలుపుతామని అన్నారు. ప్రస్తుతం గోదావరి వరద 53 అడుగులు దాటి మూడో ప్రమాద హెచ్చరిక నడుస్తున్నదని, చుక్క నీరు భద్రాచలం పట్టణంలోకి రాకుండా అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. ప్రస్తుతం వరద నీరే కాకుండా వర్షపు నీరు కూడా కాలనీలలోకి వెళ్లకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గోదావరి వరదల వలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తం అన్ని మండలాలలో మరియు ముంపు మండలాలలో కరెంటు సమస్య రాకుండా చర్యలు తీసుకున్నామని, వరదలకు రోడ్లు కట్ కాకుండా మండలాల లోని అప్రోచ్ రోడ్లను వరదల సమయంలో మూసివేసి వరదలు తగ్గగానే మరల రాకపోకలు సాగించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, వరదల వలన రైతుల పంట పొలాలలో నీరు ప్రవేశించకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని, రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎరువులు ,యూరియా, డిఏపి ,విత్తనాలు అందించడాని కి సిద్ధంగా ఉంచామని, వైద్యశాఖ పరంగా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకున్నామని, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు పట్ల తగు జాగ్రత్తలు తీసుకున్నామని, అన్ని పీహెచ్సీలలో సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకున్నామని, ప్రజలకు వైరల్ ఫీవర్స్ గాని, విష జ్వరాలు గానీ ప్రబలకుండా వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరికి పరీక్షలు జరిపి సరిపడ మందులు అందజేస్తున్నారని అన్నారు. సివిల్ సప్లై ద్వారా పునరావాస కేంద్రాలకే కాక వరద ముంపు 07 మండలాలకు అడ్వాన్సుగా 4వేల క్వింటాళ్ల బఫర్ స్టాక్ సిద్ధం చేశామని, పునరావాస కేంద్రాల్లో ఉన్న వరద బాధితులకు ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళల ద్వారా మంచి ఆహారాన్ని సరఫరా చేస్తున్నామని అన్నారు. పంచాయతీరాజ్ రోడ్లు స్కూల్ భవనాలు మరియు ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఆ శాఖలకు సంబంధించిన అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామని అన్నారు. వరద అనేది చెప్పి రాదని ఏ సమయంకైనా వరద పెరగవచ్చనే ఆలోచన మనసులో అనుకొని ఆ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని, ఏ సంఘటన జరిగినా వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకొని రావాలని, ప్రాణ నష్టం, ఆస్తి నష్టం ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఏ సమస్య వచ్చినా ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన అధికారులకు భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్, ఏ ఎస్ పి అంకిత్, ఆర్డీవో దామోదర్ రావు మరియు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లో జరిగే ఎమ్మార్పీఎస్ ధర్నాను జయప్రదం చేయండి -జిల్లా ఇన్చార్జి పడిదల రవి మాదిగ



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) జూలై 27:** ఆగస్టు 09 న ఢిల్లీలో జరిగే ఎమ్మార్పీఎస్ ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా ఇన్చార్జి పడిదల రవి మాదిగ అన్నారు. శనివారం
హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశానుసారం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట జిల్లా ఇన్చార్జి పడిదేల రవి మాదిగ విచ్చేసి మాట్లాడుతూ ఆగస్టు 9వ తారీఖున ఢిల్లీ లోజంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ ముఖ్య ఉద్దేశంగా మాదిగ మాదిగ ఉప కులాలు ఏబిసిడి వర్గీకరణ అయితే మా జీవితాలు బాగుపడతాయని చెప్పడం జరిగింది 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ పోరాటంలో ఎంతోమంది తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టి ఉద్యమాన్ని ముందుకు నడిపేయడం జరిగింది కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గతంలోనే అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణ చేస్తానని కేంద్ర మంత్రివర్యులు సుష్మ స్వరాజ్ గారు చెప్పడం జరిగింది బిజెపి ప్రభుత్వం మాయ మాటలతో కాలయాపన చేస్తూ కమిటీల పేరుతో మాదిగలను మరోసారి మోసం చేస్తుంది ఈ పార్లమెంటు సమావేశమైన ఏబిసిడి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని 33 జిల్లాలున్న మాదిగులంతా ఉవ్వెత్తున ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద మహాధర్నా ప్రదర్శన లో పాల్గొనాలని చెప్పటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్ మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరి విజయభాస్కర్ మాదిగ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి మాదిగ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పెద్దపంగు కాటయ్య మాదిగ అధ్యక్షతన ఈ సమావేశం నిర్మించడం జరిగింది జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె వెంకటేశ్వర్లు మాదిగ హుజూర్నగర్ టౌన్ అధ్యక్షు లు రెడప్పంగు రాము మాదిగ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కష్టాల రవీందర్ మాదిగ టౌన్ ప్రధాన కార్యదర్శి కందుకూరి రాము మాదిగ మేళ్లచెరువు మండల అధ్యక్షులు కుక్కల సుధాకర్ మాదిగ హుజూర్నగర్ మండల కోఆర్డినేటర్ కష్టాల సైదులు మాదిగ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,
- ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం





**సికె న్యూస్ హైదరాబాద్ ,జూలై 27 :**జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం అన్నారు. శనివారం యాదగిరిగుట్ట ,హైదరాబాదులో వేర్వేరుగా తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం ప్రథమ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించడంతోపాటు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ప్రకటించినట్లు చెప్పారు. గత ప్రభుత్వాని కంటే భిన్నంగా జర్నలిస్టులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం విజన్ తో ముందుకెళ్తుందన్నారు. తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ మాట్లాడుతూ ఆగస్టు 21న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే రాష్ట్ర మహాసభకు మాదిగ, మాదిగ ఉపకులాల జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో టిఎంజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి రాజేందర్, కార్యదర్శులు అంకగళ్ల కరుణాకర్, సుక్క అశోక్, దుబ్బ నాగేష్, రాష్ట్ర నాయకులు బొల్లె రాజన్న, మచ్చ రమేష్, శంకర్, నరసింహ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం వినియోగదారుల సమాచారం హక్కు చట్టం చైర్మన్ గా కేశవ్ గౌడ్..



**తల్లాడ, జూలై 27 ( సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ):**
ఖమ్మం జిల్లా జాతీయ వినియోగదారుల హక్కు సమాచార చట్టం. కంటే కేశవ్ గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ చైర్ పర్సన్ నల్లమోస శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకొన్నారు. ఈ సందర్భంగా కేశవ గౌడ్ మాట్లాడుతూ ఈ పదవికే వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ మహోన్నత అవకాశం కల్పించిన జాతీయనేషనల్ సమాచార చట్టం హక్కు చైర్ పర్సన్ . ఎం వి నాగేశ్వరరావు.ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే అనేక పదవులను అధిరోహించానని, వాటన్నిటికీ న్యాయం చేస్తానని వెల్లడించారు. అందర్నీ కలుపుకొని పోయి పదవుకే వన్నె తెచ్చే విధంగా పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.

## ఆగస్టు 6, 7, తేదీ చలో ఢిల్లీ కార్యక్రమన్ని విజయ వంతం చేయండి

- టిఎమ్మార్పీఎస్, టిఎంఎస్ఎఫ్, సంయుక్త ఆధ్వర్యంలో ఛలోడిల్లీ కరపత్రాలను షాద్ నగర్ ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో విడుదల
- టిఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిర్సనోళ్ల బాల్ రాజ్ మాదిగ
- రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాంగారి రవి మరియు %ఏవీ=ూూ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ



**సి కే షాద్ నగర్ :జులై 27:**ఎస్సి వర్గీకరణ బిల్లు పార్లమెంట్ సమావేశ లలో ప్రవేశ పెట్టాలి అని డిమాండ్ చేస్తూ ఆగస్టు 6,7 వ తేదీలలో జరిగే చలోఢిల్లీలో దీక్ష, ధర్నా, కార్యక్రమం ఉందని ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేయాల్సిందిగా కోరారు ఇప్పుడు జరిగే పార్లమెంటు వర్షకాల సమావేశంలో బిల్లు ఆమోదం పొందే విధంగా చర్యలు చేపట్టాలి. ఎస్.సి. వర్గీకరణ చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా సానుభూతితో కూడిన సరైన నిర్ణయం తీసుకొని భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని బలపరుస్తూ పెద్ద సామాజికవర్గమైన మాదిగ (చమార్), మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని గతంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తక్షణమే ఎస్.సి. వర్గీకరణ బిల్లు ఉషామెహ్రా కమిషన్ ఆధారంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఎస్.సి.ల జనాభా దామాష ప్రకారం ఎ, బి, సి, డి, బిల్లు పార్లమెంటు సమావేశాల్లో చట్టబద్ధత పొందే విధంగా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపాగ జంగయ్య మాదిగ, రాష్ట్ర నాయకులు మాచరం మసయ్య మాదిగ జిల్లా కర్రే కృష్ణయ్య మాదిగ , భీంరాజ్ మాదిగ, బాల్ నరసింహ మాదిగ, తుంగ.శ్యామ్ మాదిగ, రాజు మాదిగ,%ుమీూఖీ% నాయకులు దాసరి శివ, వరప్రసాద్,తదితరులు పాల్గొన్నారు

## విలేకర్ల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ విలేకరులు



- ఫరూఖ్ నగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్రత్యక్షమైన నకిలీ విలేకర్ల పై తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని మా యొక్క డిమాండ్
- %ఔజీఖీ% షాద్ నగర్ డివిజన్ కమిటీ అధ్యక్షులు టీ ఏస్ 9 మల్లేష్, ఉపాధ్యక్షుడు ప్రజాదర్బార్ అలుగొండ శీనయ్య

**సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 27:** విలేకరుల పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ విలేకరుల పై కఠిన చర్యలు తీసుకోవాలని %ఔజీఖీ% షాద్ నగర్ డివిజన్ కమిటీ అధ్యక్షులు టీ ఏస్ 9 మల్లేష్, ఉపాధ్యక్షుడు ప్రజాదర్బార్ అలుగొండ శీనయ్య అన్నారు ఇలాంటి సంఘటనలకు భయటి నుండి వచ్చే నకిలీ విలేకరులు స్థానిక మీడియా ప్రతినిధుల పేరుతో ప్రభుత్వ అధికారులను గానీ ప్రైవేటు వ్యాపార సంస్థల వద్ద డబ్బులు డిమాండ్ చెయ్యడం గానీ బెదిరింపులకు పాల్పడడం చేసిన మీడియా విలువలను దిగదర్చేల ప్రవర్తించే వ్యక్తులు ఎవరైనా సరే ఆధారాలతో మా దృష్టికి తీసుకురావాలని మా యొక్క విన్నపం జర్నలిస్టు ల విలువలు దిగదర్చేలా ప్రవర్తించే ఎంతటి వ్యక్తులు అయిన సరే సహించేది లేదని అలాంటి కొందరు వ్యక్తుల వల్ల మీడియా విలువలు దిగదజారుస్తున్నాయని ఇలాంటి సంఘటనలను %ఔజీఖీ% షాద్ నగర్ డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

## సీజనల్ వ్యాధులకు మెడిసిన్ పంపిణీ.అంగన్ వాడి కేంద్రంలో



**చేగుంట జూలై 27 సికె న్యూస్ రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )**చేగుంట మండలం, లయన్స్ క్లబ్ చెగుంట వారి ఆధ్వర్యంలో చెట్లనరసంపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మల్లారెడ్డి హాస్పిటల్ డాక్టర్ల సలహా మేరకు వారి ఆధ్వర్యంలో మెడిసిన్స్ చెగుంట లయన్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ ఆకుల సుఖేందర్, ప్రెసిడెంట్ బుర్క నాగరాజు,సెక్రటరీ రజనకు రామచంద్రం,పాస్ట్ ప్రెసిడెంట్స్ దాసోజు వీరబ్రహ్మం, వర్గంటి నాగరాజు,వైస్ ప్రెసిడెంట్ కంతి రమేష్,లయన్స్ సభ్యులు సూర్యప్రకాష్, బోగ రాజు,దుభాషి గోపి,గొట్టాల నరేష్, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు పరమాన్నం పది రూపాయల భోజనం

అన్నపూర్ణాలయం వద్ద ప్రారంభించిన గడిగేల నరసింహులు గౌడ్






**సి కే న్యూస్ :జులై 27:**షాద్ నగర్ మున్సిపాలిటీలోనీ విజనగర్ కాలనీలోని గల శ్రీ రామలింగేశ్వర సహకార సమితి అన్నపూర్ణాలయం ఆధ్వర్యంలో 10 రూపాయలకే భోజన కార్యక్రమమును శ్రీ.గడిగల రామచంద్రయ్య గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు గడిగల నర్సిములు గౌడ్ మాజీ ఆర్మీ ఉద్యోగి ,కోడలు లక్ష్మి,మనమడు కిరణ్ గౌడ్ ప్రారంభించారు.
ఇట్టి కార్యక్రమమునకు వారు 1,116/- విరాళంగా అందచేశారు
ఇట్టి కార్యక్రమములో బుచ్చయ్య,క్రాంతి కుమార్, పాతూరి బ్రహ్మయ్య, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కాలంకు నివాళులర్పించిన చేగుంట లయన్స్ క్లబ్ సభ్యులు



**చేగుంట జూలై 27 సి.కె న్యూస్ రిపోటర్ (కొండి శ్రీనివాస్)**
మెదక్ జిల్లా, చేగుంట మండల కేంద్రం లో భారతరత్న ఏపిజె అబ్దుల్ కలాం గారి వర్ధంతి పురస్కరించుకుని చేగుంట లయన్స్ సభ్యులు నివాళులర్పించారు మన భారతదేశంకు అందించిన సేవలను స్మరించుకున్నారు మన ఖ్యాతిని ప్రపంచదేశాలకు తెలియజేశిన మహానుభావుడు అని ఇలాంటి మహనీయుని వర్ధంతిని భారతీయులందరు స్మరించుకోవలని లయన్స్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా చెర్ పెర్సన్ ఆకుల సుఖేందర్, క్లబ్ సెక్రెటరీ రాజనకు రామచంద్రం, ట్రేసరేర్ న్యాలపల్లి సత్తిష్ ,వైస్ ప్రెసిడెంట్ కాంతి రమేష్, యాదగిరి సార్,రామకృష్ణ సార్,సిలువేరు నాగరాజు,అయిత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రేపు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

## - పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### -జయప్రదం చేయాలని కోరుతున్న కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకులు పెండ్ర అంజయ్య





**కూసుమంచి సి కె న్యూస్ :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి వర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారు ఆదివారం కూసుమంచి మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డిగారు ఓ ప్రకటనలో తెలిపగా, ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలందరు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు పెండ్ర అంజయ్య ప్రజలను కోరారు. ఉదయం 10 గంటలకు కూసుమంచి మండలం పాలేరులో డ్రెయినేజీల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేస్తారని, అనంతరం జుజ్జుల్ రావు పేటలో, తురకగూడెం నుంచి కిష్టాపురం వరకు, తురకగూడెం నుంచి చింతల తండా గ్రామాల వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తారని.

ఈ కార్యక్రమానికి ప్రజలందరు పాల్గొనాలని కోరారు..

## చేగుంట ఆరే శేఖర్ కి బెస్ట్ ఆల్ రౌండర్ అవార్డు

- తెలంగాణ రాష్ట్ర ఫైర్ డిపార్ట్మెంట్ ఎంపిక .





**చేగుంట జులై 27 సి కె న్యూస్ రిపోటర్ ( కొండి శ్రీనివాస్ )** మెదక్ జిల్లా, చేగుంట మండలం, చేగుంట గ్రామానికి చెందిన ఆరె శేఖర్ కి తెలంగాణ రాష్ట్ర ఫైర్ డిపార్ట్మెంట్ లో ,నూతనంగా ఎంపికైన, 483 మంది ఫైర్ మన్ లకు 4 నెలల శిక్షణ పూర్తి చేసుకొని, నిన్న జరిగినటు వంటి పాస్సింగ్ ఔట్ పరేడ్ లో బెస్ట్ ఆల్ రౌండర్ ,ట్రేని అవార్డు ను, శ్రీ నాగిరెడ్డి, ఐపీఎస్ ఆఫ్ డిజిపి ఫైర్ సర్వీస్ ,తెలంగాణ , చేతుల మీదుగా అరె శేఖర్ అందుకోవడం, జరిగింది. ఈ పాసింగ్ అవుట్ పరేడ్ కి ,తెలంగాణా రాష్ట్ర ముఖ్య మంత్రి, శ్రీ రేవంత్ రెడ్డి ,మరియు మంత్రి శ్రీధర్ బాబు, ముఖ్య అతిథిదులుగా రావడం జరిగింది.

## ముంపు ప్రాంతాలలో పర్యటించిన జిల్లా ఎస్పీ





**సి కె న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్: రహీమ్ :** ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరి వరద ముంపుకు గురి అయ్యే టేకులగూడెం గ్రామంలోని నేషనల్ హైవే163 తెలంగాణ చత్తీస్గఢ్ ప్రధాన రహదారిని ఎస్పీ డాక్టర్. పి శబరీష్ ఐపిఎస్ పర్యవేక్షించి గోదావరి వరద తగ్గే వరకు ఎవ్వరు కూడా గోదావరి దాటే ప్రయత్నం చేయకూడదని గ్రామస్తులకు ప్రయాణికులకు పలు సూచనలు చేసి, ముంపుకు గురి అయ్యే కడేకల్, కృష్ణాపురం, టేకులగూడెం గ్రామాలను సందర్శించి గోదావరి వరద ఎక్కువైతే అప్రమత్తంగా ఉండి అధికారుల సూచన మేరకు ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాల్సిందిగా సూచించారు. దానితోపాటు గ్రామ పెద్దలకు, ప్రజా ప్రతినిధులకు, రాజకీయ నాయకులకు, దళరులకు, సర్పంచులకు ఉపసర్పంచులకు మరియు అధికార ప్రతినిధులకు జులై 28వ తేదీ నుండి ఆగస్టు 3వ తేదీ వరకు ప్రభుత్వ నిషేధిత మావోయిస్టు పార్టీ వారి మావోయిస్టు వారోత్సవాలు ఉన్నందున ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వీరందరూ అప్రమత్తంగా ఉండాలనిసూచించారు.

మావోయిస్టులకు ఎవరు సహకరించవద్దు అని, మీలో ఎవరికైనా మావోయిస్టుల కదలికలపై సమాచారం తెలిస్తే అప్పటికప్పుడు పోలీసు వారికి తెలియజేయాలని అనేక సూచనలు తెలిపారు. మావోయిస్టు నిర్దిష్టమైన నిర్దేశికలు జారీ చేశారు.

జిల్లా ఎస్పీ శబరిష్, ఏటునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, పేరూరు ఎస్సై కృష్ణ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛంద రక్తదాన శిబిరం

**కృష్ణా జిల్లా, మచిలీపట్నం, సి కె న్యూస్** మచిలీపట్నం పోతేపల్లిలోని జ్యువెలరీ పార్క్ సిఎఫ్సి మీటింగ్ హాలులో ఇండియన్ రెడ్ క్రాస్ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఎర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని గౌరవ అధ్యక్షులు గోల్డ్ ప్రిన్స్ అధినేత చలమలశెట్టి నరసింహారావు ప్రారంభించారు. పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తసేకరణ చేశారు. పలువురు సంఘ సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది స్వచ్ఛంద రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జ్యువెలరీ పార్క్ సెక్రటరీ అంకెం జితేంద్ర కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా చైర్మన్ తోట శ్రీ రంగ సత్య బాలాజీ, సెక్రటరీ శంకర్ నాథ్, ట్రెజరర్ రాం బాలాజీ గారు, జ్యువెలరీ పార్క్ ట్రెజరర్ నరహరిశెట్టి వెంకట సుబ్బారావు, డా హనుమంతయ్య, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత పునరావాసకేంద్రాల్లో బరకాలు టార్చ్ లైటు లు పంపిణీ





**వి. ఆర్. పురం. సి కె న్యూస్** అల్లూరి సీతారామరాజు జిల్లా మండల
కేంద్రంలోని రేఖపల్లిలో వరద బాధిత పునరావాస కేంద్రాలను శనివారం డిప్యూటీ కలెక్టర్ ఎంపీడీవో ఫణీంద్ర ఎమ్మార్వో మౌలానా పజిల్ సందర్శించి వరద బాధితులకు అందుతున్న సౌకర్యాల గురించి నిత్యవసర సరుకులు పంపిణీ పునరావాస కేంద్రాల్లో ఉన్నవారందరికీ అందజేశారా లేదా అనే విషయం తెలుసుకోవడం జరిగింది.

అనంతరం వరద బాధిత పునరావాస కేంద్రంలో వడ్డీగూడెం గ్రామానికి చెందిన 100 కుటుంబాలకు టార్పాలిన్లు, టార్చ్ లైట్లు అందజేశారు,

ఈ కార్యక్రమంలో రాజవొమ్మంగి తహసీల్దారు పునరావాస కేంద్ర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ చేయూత






**కృష్ణా జిల్లా, మచిలీపట్నం, సి కె న్యూస్**
భారీ వర్షాల కారణంగా నష్టపోయిన కుటుంబానికి రెడ్ క్రాస్, కృష్ణా జిల్లా శాఖ శుక్రవారం చేయూత నందించింది. బందరు మండలం, లక్షమణరావుపురంలో భారీ వర్షాల కారణంగా సర్వం కోల్పోయిన మద్దిల కృష్ణవేణి కుటుంబానికి రెడ్ క్రాస్ జిల్లా, చైర్మన్ తోట బాలాజీ, సెక్రటరీ భవిరి శంకర్ నాథ్ చేతుల మీదుగా తాత్కాలిక నివాసం ఏర్పాటుకు టార్పాలిన్, వంటపాత్రలు, సబ్బులు, పేస్టులు వాటితో కూడిన హైజెనిక్ కిట్ అందజేశారు. అదే విధంగా బందరు మండలం తాళ్లపాలెం గ్రామం జొన్నలవారిమోడిలో శనివారం తెల్లవారు జామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన అడ్డాల అంజమ్మ కుటుంబానికి టార్పాలిన్, వంటపాత్రలు, హైజీన్ కిట్ అందచేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపాలెం వీఆర్వో, రెడ్ క్రాస్ కృష్ణాజిల్లా కోఆర్డినేటర్ హరికృష్ణ పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఆకులతో బొమ్మలు





**కోటవురట్ల, సి కె న్యూస్** శిక్షా సప్తాహ్ విద్య వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన కోటవురట్ల పి ఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి హెచ్ఎం నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆరవ రోజు పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎంఈఓ లు రామారావు, జోషి, విద్యార్థులు ఉపాధ్యాయు ల చేతుల మీదగా హై స్కూల్ ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులు పేపర్ పై ఆకులతో చేసిన బొమ్మల ఆకృతులు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచాయి.వీటిని తిలకించిన ఎంఈఓ లు విద్యార్థులను అభినందించారు. పర్యావరణ పరిరక్షణ గూర్చివిద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రమీల, భాను, చంద్రశేఖర్, శేఖర్, అనురాధ, బిఎస్ ప్రసాద్, కృష్ణ, సంధ్య, రత్నం, కళ్యాణం, లక్ష్మి రామలక్ష్మి, రాజీవ్, శిరీష, కిషోర్, బాబు, వీరబాబు, శ్రీనివాస్, ప్రభాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఆరోవ రోజు కొనసాగుతుంది...



# ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం,మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన కూటమి నాయకులు.





**పోలవరం సి కె న్యూస్** పోలవరం లోని ప్రభుత్వ హైస్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి పేద, మధ్య తరగతి విద్యార్థులు మెరుగైన విద్యనందించడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు ప్రైవేటుకు దీటుగా విద్యార్థులకు వసతులు కల్పించడానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని అన్నారు. అనంతరం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకాన్ని కూటమి నాయకులు పరిశీలించారు. పాఠశాలలో నాణ్యత రుచికరమైన భోజనాన్ని అందిస్తున్న హెచ్ఎం ను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గునపత్తి చిన్ని, జనసేన సీనియర్ నాయకులు హెచ్ఎం కె,లక్ష్మీకాంతం, ఉపాధ్యాయులు, కొణతాల ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షులు కామిశెట్టి నాగరాజు, బిజెపి నాయకులు కరిబండి నాగరాజు, బండి బాబి, కుడిదాల శ్రీను, రాము మణికంత, రాదయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులును ఆదుకునే విష్యం లో ప్రభుత్వం విఫలం... సర్పంచ్ పిట్టా రామారావు.

- పది అడుగుల నీళ్లలో మా ఇల్లు ఉన్నాయి గుట్టలే మాకు దిక్కు
- అర కొరక అందిన నిత్యవసరాలు ఇప్పటివరకు వరద బియ్యం లేవు

**వి ఆర్ పురం సి కె న్యూస్** వరద ఉధృతి పెరుగుతుండడంతో మండలంలోని ముంపు గ్రామాలలో వైసిపి నాయకులు శనివారం చినమ్మట్టపల్లి పంచాయతీ, రామవరం పంచాయతీ లలో పర్యటించి వరద బాధితులతో మాట్లాడిన వైసిపి మండల నాయకులకు వారి బాధలను గోడును చెప్పుకొని కన్నీళ్లు పెట్టుకున్న చింతరేవుపల్లి గ్రామ వరద బాధితులు, నెల నెల ఇచ్చే రేషన్ బియ్యం ఇచ్చారు తప్ప వరద బియ్యం, ఇవ్వలేదని, మా ఇళ్లలోకి 10అడుగుల లోతు వరకు నీరు వచ్చిందని గుట్టలే మాకు దిక్కని అరకొరక్కగా నిత్యావసరాలు ఇచ్చారని వారి బాధను చెప్పుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పిట్టా రామారావు, మండల వైస్ ప్రెసిడెంట్ చిక్కాల బాలు మాట్లాడుతూ వరదలు వచ్చి సుమారు 10 రోజులు కావస్తుందని వరద బాధితులకు కనీశం వరద బియ్యం ఇవ్వకపోవటం చాల బాధాకరమని గత ప్రభుత్వం వరద పట్ల చాల అప్రమత్తంగా ఉండి వరద బాధితులను అన్నివిధాలుగా ఆదుకుందని నాలుగు ఐదు రకాల కూరగాయలు వంకాయలు, బెండకాయలు, టమాటా, పచ్చిమిర్చి, దుంపలు, క్యాబేజి, ఆనపకాయ,తో పాటు పాలు బిస్కెట్ నిత్యావసర సరుకులు ఇచ్చిందని అంతే కాకుండా 2000రూపాయలు తక్షన సహాయం ఇచ్చి వరద బాధితులను ఆదుకుందని ఈ సందర్భంగా ఇప్పుడున్న ప్రభుత్వనికి గుర్తు చేసారు.వరద బాధితుల టార్ఫాలిన్ లు అడిగితె గత సంవత్సరం ఇచ్చాము కదా అని చెప్పటం విడ్డురంగా ఉందని ఎందుకంటే గుడారం వేసుకున్నాక గట్టిగ గాలి వాన వస్తే గుడారం చిరిగి చిలికలుగా పోతుందనే విష్యాన్ని అధికారులు గమనించి తక్షణమే వరద బాధితులందరికి గతం ఇచ్చిన వారికీ కూడా టార్ఫాలిన్ లు ఇవ్వాలని, వరదలు వచ్చి 10 రోజులు కావస్తుందని ఒకసారి మాత్రమే నిత్యావసరాలు ఇచ్చారని అవికూడా అరకొర ఉల్లిపాయలు ఆలుగడ్డలు పప్పు మాత్రమే ఇచ్చారని నీరు చుట్టూచేరిన గ్రామాలు అన్నిటికి నిత్యావసరాలు ఇవ్వాలని, వర్షాకాలం అందులోను వరదలు సమయం కాబట్టి వరద బాధితులు అందరికి దోమతెరలు ఇవ్వాలని, ప్రభుత్వం ప్రకటించి న తక్షన సహాయాన్ని అందరికి వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు, ముక్యంగా పోలవరం ముంపు గ్రామాలకు పోలవరం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో అరకుపార్లమెంట్ కార్యదర్శి బొడ్డు సత్యనారాయణ, మండలం నాయకులు కోటం జయరాజు, ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు, మాచర్ల వెంగలరావు, మోడెమ్ నరేష్,రేవు బాలరాజు వార్డు సభ్యులు గూటలా నవీన్, గుటల ముత్యాలరావు,మిల్లు దుర్గరావు,తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## వాడేసిన మెడిసిన్ కవర్లు పారేయకండి.. ఇలా వాడితే

# మీ కిచెన్ మెరుస్తుంది... చూస్తే వావ్ అనాల్సిందే...!

మాడిపోయిన వంటపాత్రలను శుభ్రం చేయడానికి ఇబ్బందులు పడాల్సిందే. ఇందుకోసం చాలా మంది సబ్బును వాడుతుంటారు. మరికొందరు దీన్ని శుభ్రం చేసుందుకు బూడిదను కూడా ఉపయోగిస్తారు. అయినప్పటిలా వంటపాత్రలకు మునుపటి మెరుపు తీసుకురాలేకపోతారు. అలాంటప్పుడు ఈ వంటగది చిట్కాలు మీకు సహాయపడతాయి. వాడేసిన మెడిసిన్ కవర్లు పారేయకండి.. ఇలా వాడితే మీ కిచెన్ మెరుస్తుంది.. చూస్తే వావ్ అనాల్సిందే..!

వంటగదిలో అనేక రకాల పాత్రలు ఉపయోగిస్తుంటారు. కళాయి, పెద్ద పెద్ద గిన్నెలు ఇలా అనే ఆయా వంటల కోసం అనేక రకాల పాత్రలను వాడుతుంటాం.. ఇక వంట చేసే క్రమంలో పాత్రలు మాడిపోవడం సహజంగానే జరుగుతూ ఉంటుంది. పాత్రలు మాడిపోవడం వల్ల నల్లగా మారుతుంటాయి. మాడిపోయిన వంటపాత్రలను శుభ్రం చేయడానికి ఇబ్బందులు పడాల్సిందే. ఇందుకోసం చాలా మంది సబ్బును వాడుతుంటారు. మరికొందరు దీన్ని శుభ్రం చేసుందుకు బూడిదను కూడా ఉపయోగిస్తారు. అయినప్పటిలా వంటపాత్రలకు మునుపటి మెరుపు తీసుకురాలేకపోతారు. అలాంటప్పుడు ఈ వంటగది చిట్కాలు మీకు సహాయపడతాయి.

మీ వంటింట్లో మాడగొట్టిన వంటపాత్రలను తిరిగి కొత్తవిగా చూడాలనుకుంటే ఈ టిప్స్ మీకు సహాయపడతాయి. ఇందుకోసం మీరు మీ ఇంట్లో ఉన్న ఖాళీ మందు పన్నీలు అంటే వాడేసిన మందు బిళ్లల అట్టలు .. ఇవి ఉంటే చాలు. వాడేసిన మందుల పన్నీలను పరేయకుండా నిల్వ చేసుకుంటే సరిపోతుంది. ఎందుకంటే ఖాళీ మెడిసిన్ రేపర్లు మీ వంటగది పనిని సులభతరం చేస్తాయి. వంట చేస్తుండగా మాడిపోయిన కడాయి, పాన్ మునుపటిలా మెరవాలంటే.. ముందుగా దానిపై ఉప్పు, లేదా తినే సోడా వేయండి.. ఇప్పుడు దానిపై కొద్దిగా వేడినీరు పోయాలి. ఇప్పుడు మెడిసిన్ రేపర్ సహాయంతో 2 నుంచి -4 నిమిషాలు రుద్దండి. ఈ ట్రిక్ వాడకంతో మీ వంటింట్లోని తవా, లేదంటే పాన్ మునుపెన్నడూ లేని విధంగా మెరుస్తుంది.

అలాగే, కత్తెరకు పదును పెట్టండి.. మొండిబారిన కత్తెర అంచులకు పదును పెట్టేందుకు కూడా మెడిసిన్ కవర్ ఉపయోగపడుతుంది. ఇంట్లో ఉపయోగించే కత్తెర అంచు మెడిసిన్ కవర్ సహాయంతో పదును పెట్టవచ్చు. ఇందుకోసం ముందుగా ఒక రేపర్ తీసుకోవాలి. అదే మొండిబారిన కత్తెరతో చిన్న చిన్న ముక్కలుగా కట్ చేస్తూ ఉండాలి. దీన్ని కనీసం రెండు నుండి మూడు నిమిషాల పాటు చేస్తూ ఉంటే..కత్తెర అంచు చాలా పదునుగా మారుతుంది...

మీరు మిక్సర్ గ్రైండర్ బ్లేడ్‌లను మెడిసిన్ రేపర్‌తో పదును పెట్టవచ్చు. దీని కోసం ముందుగా కత్తెరతో మెడిసిన్ రేపర్ చిన్న ముక్కలను కత్తిరించుకోవాలి. ఆ తర్వాత ముక్కలన్నీ ఒక మిక్సీ జార్‌లో వేసి రెండు నిమిషాలపాటు తిప్పాలి. ఈ ట్రిక్ సహాయంతో, మిక్సర్ బ్లేడ్ అంచు పదునుగా మారుతుంది....

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు.. వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు





మనిషి తన మేథస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేథ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్థవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..

**వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు**

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది. క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది.

రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

**ఔషధ పరిశోధన వేగవంతం**

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్థవంతంగా, వేగంగా చేయగలదు.

**టెలీ హెల్త్**

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.

**నిర్వహణ సులభతరం**

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

**వైద్య విద్య కొత్త పుంతలు**

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి. ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.

**క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు**

**మానవ పరమైన తప్పిదాలకు చెక్**


**వైద్యుల పని సులభతరం**

**దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు**

**రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు**

**వేగంగా నూతన ఔషధాల పరిశోధన**







# బికినీలో బాలయ్య బ్యూటీ హాట్ ట్రీట్...!



ఇండస్ట్రీలో హీరోయిన్ గా క్లిక్ అవ్వాలి అంటే ముందు అందం ఉండాలి. ఆ తర్వాత ఆకట్టుకునేలా నటించగలగాలి. ఈ రెండు క్వాలిటీలు ఉంటే హీరోయిన్ గా సెట్ అయినట్లే. అయితే దానితో పాటు అదృష్టం కూడా ఉండాలి. ఈ విషయంలో హాట్ బ్యూటీ సోనాల్ కి అదృష్టం తక్కువ అనే చెప్పాలి. ఎందుకంటే స్టార్ హీరోయిన్ గా ఎదగడానికి కావాల్సిన క్వాలిటీలు పుష్కలంగా ఉన్నా సోనాల్ కి ఇప్పటి వరకు అదృష్టం మాత్రం కలిసి రాలేదనే చెప్పాలి. చూడగానే ఆకర్షించే అందం సోనాల్ ది. ఇప్పటి వరకు ఆమె చాలా అవకాశాలు వచ్చినప్పటికీ, స్టార్ హీరోయిన్ గా మాత్రం ఎదగలేకపోయింది. అయితే, ఈ బ్యూటీకి సోషల్ మీడియాలో క్రేజ్ మాత్రం చాలా ఎక్కువ. సోనాల్ కి కేవలం ఇన్ స్టాగ్రామ్ లో దాదాపు 5 మిలియన్ల మందికి పైగా ఫాలోవర్స్ ఉన్నారు. ఇక, సోనాల్ సోషల్ మీడియాలో ఫోటోలు చూస్తే, కుర్రాళ్లకు నిద్రపట్టదు అనే చెప్పాలి. ఎప్పటికప్పుడు తన హాట్ ఫోజులతో మతి పోగొడుతూ ఉంటుంది. తాజాగా కూడా నలుపు రంగు బికినీలో హాట్ ట్రీట్ ఇచ్చింది. ప్రకృతి ఒడిలో నలుపు రంగు బికినీలో సేదతీరుతున్నట్లుగా ఉంది ఆ ఫోటో. మామూలుగా సోనాల్ మోడ్రన్ డ్రెస్ లో కనిపిస్తేనే కుర్రాళ్ల గుండెల్లో రైల్లు పరుగెడుతూ ఉంటుంది. అలాంటిది ఇక ఆమెను బికినీలో చూస్తే తట్టుకోగలరా? ఇప్పుడు చాలా మంది పరిస్థితి అలానే ఉంది. ఇక, బికినీలో సోనాల్ నడుము, థైస్ అందాలు చాలా స్పష్టంగా కనపడుతున్నాయి. ఈ ఫోటోలు చూసి, ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. ఫోటో షేర్ చేసిన కొద్ది గంటలకే వేలల్లో లైకులు రావడం విశేషం. ఇక తెలుగులో సోనాల్ కి ఎక్కువగా బాలయ్య మూవీల్లో నటించే అవకాశం దక్కించుకుంది. తెలుగులో ఎందరి హీరోలతో నటించినా.. నందమూరి బాలకృష్ణ చిత్రాల ద్వారానే సోనాల్ చౌహాన్‌కు మంచి గుర్తింపు వచ్చింది. లెజెండ్, డిక్టేటర్, రూలర్ చిత్రాలలో సోనాల్ ఆకట్టుకున్నారు. మోడలింగ్ తో కెరీర్ మొదలుపెట్టిన ఆమె హిందీ సినిమా జన్నత్‌తో సినిమాల్లోకి అడుగుపెట్టారు. 2008లో 'రైన్ బో' చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. ఇప్పటికీ, మంచి రోల్ కోసం ఆమె కష్టపడుతూనే ఉంది.

## ఎత్నిక్ వేర్‌లో అందమైన హీనా ఖాన్




## రకుల్ తాప్సీకి ఎదురైన పరిస్థితే ఈ భామకు..!

గుంటూరు కారం – ఉస్తాద్ భగత్ సింగ్ లాంటి క్రేజీ సినిమాల నుండి పూజా ఆకస్మికంగా వైదొలిగిందని కథనాలొచ్చాయి. దర్శకనిర్మాత లతో సఖ్యత కుదరలేదు... పారితోషికం సహా చాలా విషయాల్లో పట్టు విడుపు లేకపోవడంతో ఇబ్బంది ఎదురైందని టాక్ వినిపించింది. కారణం ఏదైనా కానీ రెండు క్రేజీ ప్రాజెక్టుల నుంచి ఒకేసారి వైదొలగాల్సి వచ్చింది.ప్రభాస్ తో రాధేశ్యామ్ డిజాస్టరైనప్పటి నుంచి పూజాకి టైమ్ కలిసి రావడం లేదని చెప్పాలి. అంతేకాదు.. ఈ నాలుగైదేళ్ల లో తెలుగు చిత్రసీమ లో ఒక వెలుగు వెలిగిన పూజా కెరీర్ పరంగా ఉన్నట్టుండి జీరోకి పడిపోవడం నెటిజనుల్లో చర్చగా మారింది. ఈ భామ కు కూడా రకుల్ – తాప్సీ వంటి తారల కు ఎదురైన సన్నివేశమే ఎదురైందన్న చర్చా వేడెక్కిస్తోంది. ఏదేమైనా ఆ రెండు అవకాశాలు కోల్పోయినందుకు బుట్టబొమ్మ కలత చెందుతోందా? అంటే అలాంటిదేమీ లేదనేది తాజా వార్తల సారాంశం. పూజా కు బాలీవుడ్ లో బలమైన అండదండలు ఉన్నాయి. అక్కడ సల్మాన్ ఖాన్– అక్షయ్ కుమార్ లాంటి స్టార్లతో తనకు మంచి సత్సంబంధాలున్నాయి. ఆ ఇద్దరి సినిమాల్లో ఇప్పటికే నటించేసింది కూడా. ఇప్పుడు ఖిలాడీ అక్షయ్ కుమార్ మరో అద్భుత అవకాశాన్ని కల్పించారని పూజా కు ఇది సరైన ఆసరా అని టాక్ వినిపిస్తోంది. అక్షయ్ తదుపరి హౌస్ ఫుల్ 5 కోసం సన్నాహకాల్లో ఉన్నారు. ఈ చిత్రం కోసం పూజా పేరును సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. ఇదే గాక మరో రెండు ఇతర ప్రాజెక్టుల కు పూజా కమిటయ్యేందుకు చర్చలు సాగిస్తోందట. కారణం ఏదైనా టాలీవుడ్ నుంచి ఆకస్మిక నిష్క్రమణం అభిమానులు ఊహించనిది. ఇప్పుడు రకుల్– తాప్సీ– ఇలియానా తరహా లో తాను కూడా హిందీ చిత్రసీమ పైనే ఆధారపడాల్సి ఉంటుంది. బాలీవుడ్ లో ఇప్పుడున్న పోటీ లో ఇతరు లతో పోటీపడుతూ దూసుకుపోవడం అంత సులువేమీ కాదన్నది ఊహించగలిగేదే.



## స్వర్గంలో ఈవెంట్.. పెళ్లి కూతుళ్లుగా మారిన హీరోయిన్లు



వధువుగా అలంకరణ.. పెళ్లి రోజు ఆమె జీవితంలో అత్యంత అరుదైన క్షణం. వధువు వేషధారణలో సంపూర్ణంగా ఉత్తమంగా కనిపించడం ఒక ప్రతిష్టాత్మకమైన క్షణం. అమెజాన్ ఒరిజినల్ సిరీస్ – మేడ్ ఇన్ హెవెన్ – ఆమె(స్త్రీ) జీవితంలోని ప్రత్యేక సందర్భాన్ని తెరపరిచే ఒక వేదిక. మోస్ట్ అవైటెడ్ సీజన్ 2 ట్రైలర్ లాంచ్‌కు ముందు సిరీస్‌లోని వధువులు ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ప్రేక్షకుల నిరీక్షణలో ఉద్విగ్నతను పెంచారు. అందమైన వధువుల వీక్షణ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అంతా. మృణాల్ ఠాకూర్, రాధికా ఆప్టే, శిబానీ దండేకర్, సారా జేన్–దయాస్, నైనా సరీన్, ఎల్నాజ్ నోరౌజీ, కల్లిరోయ్ ట్జియాఫెటా, జైన్ మేరీ ఖాన్, షీనా ఖలీద్ వంటి అందమైన వధువుల ప్రత్యేక చిత్రాలతో ప్రైమ్ వీడియో వీక్షకులను ఆటపట్టిస్తూ టీజర్ ని విడుదల చేసింది. ఈ సీజన్‌లో వధువులుగా నటించిన నటీనటుల కథ ఎలా సాగుతుంది? అనే ఊహాగానాలతో అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. మేడ్ ఇన్ హెవెన్ సీజన్ 2ని ఎక్సెల్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ – టైగర్ బేబీ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మించాయి. నిత్యా మెహ్రా, అలంకృత శ్రీవాస్తవ, నీరజ్ ఘైవాన్‌లతో కలిసి రీమా కగ్టి – జోయా అక్తర్‌లు రూపొందించారు. ఈ జోడీ స్వయంగా దర్శకత్వం వహించారు. శోభితా ధూళిపాళ , అర్జున్ మాథుర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ ధారావాహికలో జిమ్ సర్భ్, కల్కి కోచ్లిన్, శశాంక్ అరోరా, శివాని రఘువంశీ, విజయ్ రాజ్, మోనా సింగ్, ఇష్వాక్ సింగ్, త్రినేత్ర హల్దార్ తదితరులతో పాటు కొత్త తరం తారలు నటించారు. 7–ఎపిసోడ్ ల సిరీస్ భారతదేశంలోని ప్రైమ్ వీడియో లో ప్రపంచవ్యాప్తంగా 240 దేశాలు భూభాగాల్లో ఆగస్టు 10 నుండి ప్రత్యేకంగా ప్రీమియర్ అవుతుంది.